# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 28, మార్చి 2024 | 16 పేజీలు




## ఆలయ భూముల రక్షణకు చర్యలు

- వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో కొండామురళి
- ప్రజలతో మమేకమవుతున్న సుస్మిత పటేల్
- సమావేశంలో మంత్రి కొండా సురేఖ
- వరంగల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం



**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని దేవాలయ భూముల రక్షణ కోసం కృషి చేస్తానని దేవాదాయ పర్యావరణ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం ఓసిటీలోని

2లో...



### రంజాన్ వేళలు

ఇఫ్తార్ సా॥ 06 : 38

సహర్ ఉ॥ 04 : 57



# ఆరెంజ్ అలర్ట్

- మండుతున్న ఎండలు
- మార్చిలోనే భానుడి భగభగలు
- బయటకు రావాలంటేనే భయపడుతున్న ప్రజలు
- పలు ప్రాంతాల్లో 40 డిగ్రీలు నమోదు
- అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్న డాక్టర్లు

2 లో..

**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :** వేసవి భగభగలు ప్రజలను హడలెత్తిస్తున్నాయి. ఉదయం 8 నుంచి మొదలవుతున్న వేడి సెగలు రాత్రి ఏడు వరకు తగ్గడం లేదు. మార్చి నెలలోనే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటడం కలవరపరుస్తోంది. మొన్నటి వరకు అక్కడక్కడ కురిసిన చిరు జల్లులతో వాతావరణం కొంత చల్లబడింది.

కానీ, రెండు రోజుల నుంచి ఉష్ణోగ్రత తీవ్రత పెరిగింది. మరో అయిదు రోజులు ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్‌ను ప్రకటించడంతో అప్రమత్తంగా ఉండాలంటూ వైద్యులు సూచనలు చేస్తున్నారు. అత్యవసరమైతే తప్ప ఎండలో వెళ్లకూడదని వేడి తీవ్రత తగ్గిన తరువాత వెళితే మేలని డాక్టర్లు చెబుతున్నారు.

**బోసిపోతున్న రహదారులు..**

ఎండలు పెరుగుతుండటంతో జనం ఆవసరమైతే తప్ప బయటకు రావడం లేదు. దీంతో మధ్యాహ్న సమయంలో రహదారులు జనం లేక బోసిపోతున్నాయి. తప్పనిసరి బయటకు వచ్చినవారు కూడా తలకు టవళ్లు,స్కార్ఫ్‌లు చుట్టుకుని జాగ్రత్త పడుతున్నారు. ముఖ్యంగా ఉదయం 12 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జనం రాకపోకలు తగ్గిపోయాయి.

**జనం విలవిల**

ఏటా మే నెలలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ నెలలో హెచ్చు తగ్గులు లేకుండా వరసగా 38 నుంచి 40 డిగ్రీలపైన ఉష్ణోగ్రత ఉండటం ఇదే మొదటిసారి. భవనాల గోడలు



## ట్రాఫిక్ నిబంధనలు మున్సిపల్ వాహనాలకు వర్తించవా...?

9 పేజీలో

- నెంబర్లు ఉండవు.. ఇన్సూరెన్స్ ఉండదు..!
- టీఆర్ నెంబర్‌పై నడుస్తున్న ఆటోలు
- మున్సిపాలిటివి చర్యలు ఎందుకు లేవు
- సాధారణ ప్రజలకేనా నిబంధనలు
- నిద్రమత్తులో రవాణాశాఖ

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** ఇంటిపన్ను, నల్లాబిల్లులు, షాపు ట్రేడ్‌లైసెన్స్, ఇంటినిర్మాణాలు లేకపోతే జరిమానాలు





## ఐపీఎల్ హోరు... పల్లెల్లో బెట్టింగుల... జోరు

ఈజీ మనీ కోసం యువకుల ఆరాటం

- ప్రతీ సంవత్సరం రూ.లక్షల్లో బెట్టింగ్
- వ్యవహారమంతా ఆన్‌లైన్‌లోనే
- పట్టణాలు, పల్లెలు అని తేడా లేకుండా జరుగుతున్న బెట్టింగ్

2లో..

**ప్రభాతవార్త-పరకాల:** అదే ఊపు..అదే జోరు..పదికి వంద..వందకి వెయ్యి..వెయ్యికి పదివేలు..ఇలా ఐపిఎల్ బెట్టింగ్ బూకీలు భలే చురుకుగా లక్షలాది రూపాయలు జూదం ఆడేస్తున్నారు.పోలీసులు కన్నుకప్పి కాయ్‌రాజా.. కాయ్ అంటూ ఐపిఎల్ బెట్టింగ్ పరకాలలో జోరందుకుంది.కేవలం మొబైల్‌తో ఒప్పందాలు చేసుకొని అన్నకున్నది అనుకున్నట్టు చెప్పిన సమయానికి,చేరాల్సి న స్థలానికి కరెన్సీ కట్టలు చేరిపోతున్న ఐపీఎల్ బెట్టింగ్‌లు సజావుగా సాగిపోతున్నాయి.బుధవారం ముంబాయి, హైద్రాబాద్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌పై బూకీలు ఇచ్చే భారీ ఆఫర్లను మునుపున్నడూలేని విధంగా చాలా బెట్టింగ్‌లు జరిగినట్లు తెలిసింది.హైదారాబాద్ జట్టు



## నిఘా వ్యవస్థ ఏమైంది..?

తహశీల్దారుకు ఫిర్యాదు చేసిన సమాధానం లేదు

- పొద్దుందాకా గేట్లకు తాళం.. తెల్లారిందాకా మట్టి తోలకాలు
- బాధితురాలు రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 17న పిర్యాదు
- కేసు నమోదు చేయకుండా కాలయాపన చేస్తున్న పోలీసులు
- మట్టి తొవ్వకాలతో ఏర్పడిన పెద్ద లోయ
- బడాబాబుల కనుసైగల్లో నడుస్తున్న వైనం
- లబోదిబో అంటున్న భూయజమానురాలు

2 పేజీలో

## పేలుడు పదార్థాలు రవాణా చేస్తున్న ఇద్దరు అరెస్ట్



- 1300కేజీల పేలుడు పదార్థాలు స్వాధీనం
- జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్
- 50ఎలక్ట్రానిక్ డిటోనేటర్స్, 32బాక్సుల్లో జెలిటెన్ స్టిక్స్ స్వాధీనం

2 పేజీలో

**మరిపెడ,మార్చి27,ప్రభాతవార్త:** పేలుడు పదార్థాలు రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను బుధవారం అరెస్ట్ చేయగా ఒకరు పరారీలో ఉన్నట్లు జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పి వివరాలు వెల్లడిస్తూ మరిపెడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా వీరారం క్రాస్‌రోడ్డు వద్దకు చేరుకోగా వారికి ఎదురుగా బొలెరో ట్రాలి వస్తూ వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నిస్తుండగా అనుమానం వచ్చి బొలెరో ట్రాలిని ఆపి అట్టి వాహనాన్ని తనిఖీ చేయగా అందులో ఉన్న బాక్సులను పరిశీలించగా అందులో పేలుడు పదార్థాలు ఉండడంతో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. వారిలో ఎ1నిందితునిగా జగిత్యాల జిల్లా వెలగటూరు మండలం జగదేవ్‌పేట గ్రామానికి చెందిన కస్తూరి కుమార్ తండ్రి సారయ్య, ఎ2 నిందితునిగా బాధావత్ కిషోర్ తండ్రి కబీర్‌దాస్ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం దంటకుంట గ్రామానికి చెందిన వ్యక్తి. ఎ3గా ఉన్న కస్తూరి సారయ్య తండ్రి కొమురయ్య

# నిఘా వ్యవస్థ ఏమైంది..?

మొదటి పేజీ తరువాయి :

మహబూబాబాద్,మార్చి27,ప్రభాతవార్త

మున్సిపాలిటి పరిధిలోని ఆర్తిగార్డెన్ సమీపంలో కంకరమిల్ వెనుక భాగాన ఉన్న గాంధీపురం గ్రామానికి చెందిన దుడ్డెల పెద్దవెంకటయ్య(లేట్) సర్వే నెంబర్ 287/246లో 1ఒక ఎకరం 32గుంటలు భూమి ఉండగా గత 60సంవత్సరాల నుండి ఈ భూమిని చేస్తున్నారు. అయితే గత 5సంవత్సరాల క్రితం వెంకటయ్య మృతిచెందగా అట్టి భూమిని చేసేవారు ఎవరు లేక భూమి సేద్యం లేక ఖాళీగా ఉండడంతో కొందరు వ్యక్తులు అట్టి భూమిలో రాత్రి సమయంలో జెసిబిలతో మట్టి తొడి టిప్పర్ల సాయంతో మహబూబాబాద్ పట్టణానికి తరలిస్తున్నారని వెంకటయ్య బార్య పూలమ్మ ఆరోపించారు. విషయం తెలిసిన వెంటనే వారి భూమి వద్దకు చూసేసరికి పెద్ద గొయ్యి ఉండడంతో లబోదిబో మంటూ ఈ నెల 17న పూలమ్మ రూరల్ పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు పిర్యాదు చేసింది. సంబంధిత ఎఫ్ఐఆర్ కాపి అడుగగా మేము వారిని పిలిచి మాట్లాడుతామని చెప్పి పంపించారు. మూడు వెళ్లి అడిగినా అదేమాట చెబుతూ దాటవేసే దోరణితో వ్యవహరిస్తున్నారు. మళ్లీ వారం తర్వాత వెళ్లి అడుగగా మేము విచారిస్తామని చెప్పి ఇద్దరు పోలీసులు వచ్చి స్థలాన్ని పరిశీలించి వెళ్లారన్నారు. మరుసటి రోజు వెళ్లి అడుగగా మీ భూమికి మేము కాపలా ఉంటామా మేరు మట్టి తొడిన వారిని పట్టుకొని చెప్పండి వారిపై చర్యలు తీసుకుంటామని బాదితురాలు పూలమ్మపై విరుచుకపడ్డారు. దిక్కుతోచని స్థితిలో పూలమ్మ తహశీల్దారుకు ఈ నెల 20న పిర్యాదు చేయగా విచారణ చేపడుతామని కార్యాలయ సిబ్బంది చెప్పి ఇన్ని రోజులు గడుస్తున్నా ఏ విచారణ జరుపలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తుంది. ఇన్నిసార్లు వెళ్లిన సంబందిత అధికారులు నిమ్మకునీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారంటే వారి వెనుక



బడాబాబుల హస్తం ఉండవచ్చు. ఇంత జరుగుతున్నా బీదొనికి న్యాయం దక్కట్లేదు. ఏ కార్యాలయానికి వెళ్లినా సరైన సమాదానం చెప్పకుండా దాటవేసే దోరణిలో అధికారులు వ్యవహరిస్తున్నతీరుతో సగటు సామాన్య వ్యక్తి పోలీస్ స్టేషన్‌కు వెళితే న్యాయం జరుగుతుందని అనుకుంటే కనీస స్పందన కూడా కరువైతుంది. రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ చేస్తున్నా సిబ్బందికి మట్టి తొలకాలు కనబడడంలేదా అందుకు జిల్లాలో నిఘా వ్యవస్థ పూర్తిగా విఫలమైందని చెప్పవచ్చును. మున్సిపాలిటి పరిధిలో ఎక్కడ చూసినా సిసి కెమెరాల నిఘా ఉంది కాని పోలీసులు వారిపై చర్యలకు ఎందుకు పాల్పడడం లేదంటే వారి వెనుక బలమైన శక్తి ఉందని అర్థమవుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు న్యాయం చేయాలని బాధితురాలు కోరుతుంది.

# ఆరెంజ్ అలర్ట్

మొదటి పేజీ తరువాయి :

వేడెక్కుతున్నాయి. ట్యాంకుల్లోని నీరు రాత్రి వరకు కూడా వేడిగానే ఉంటోంది. భరించలేని ఉక్కపోతతో జనం విలవిలలాడుతున్నారు. క్షణం ఫ్యాన్ లేకుంటే చెమటలు పడుతున్నాయి.

**వడదెబ్బ తగలకుండా జాగ్రత్త తీసుకోవాలి**

రానున్న రోజుల్లో గరిష్ట పగటి ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని, ప్రతీ ఒక్కరు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రముఖ హోమియో వైద్యుడు డాక్టర్ పావుశెట్టి శ్రీధర్ తెలిపారు. ఉదయం 11 గంటల్లోపు, సాయంత్రం 4 గంటల తర్వాతే ప్రయాణం చేయాలని చెప్పారు. ఎండకు చెమట వల్ల శరీరంలోని నీటిశాతం తగ్గి వడదెబ్బకు గురవుతారని, నీటిని ఎక్కువగా తాగాలని సూచించారు. మజ్జిగ, కొబ్బరినీరు వంటివి తీసుకోవడం వల్ల చెమట ద్వారా బయటకు వెళ్లే లవణాలు మళ్లీ భర్తీ చేసుకోవచ్చునునని తెలిపారు. తప్పని సరిగా ఎండలో వెళుతున్నప్పుడు తలపై టోపీ లేదా టవల్ ధరించాలన్నారు. ఎండ ప్రభావం పిల్లలు, వృద్ధులపై అధికంగా ఉంటుందని తెలిపారు. వాంతులు, విరేచనాలు, కళ్లు తిరిగి పడిపోవడం వంటివి వడదెబ్బ లక్షణాలు..వారిని వెంటనే నీడలోకి తీసుకెళ్లి తడిగుడ్డతో తుడవాలని సూచించారు. సేదతీరిని తర్వాత వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించాలని డాక్టర్ తెలిపారు. వారంలో నమోదైన ఉష్ణోగ్రతలు

| తేదీ | గరిష్టం | కనిష్టం |
|---|---|---|
| 21 | 35 | 21 |
| 22 | 37 | 23 |
| 23 | 38 | 24 |
| 24 | 38 | 23 |
| 25 | 36 | 24 |

# ఆలయ భూముల రక్షణకు చర్యలు

మొదటి పేజీ తరువాయి :

వరంగల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరంగల్ నగరంలోని పురాతన ఆలయాలను, ఖిలా వరంగల్ కోటను అభివృద్ధి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో దేవాలయ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని తెలిపారు. ఆక్రమణకు గురైన భూములను అధికారులతో సర్వే చేయించి దేవాదాయ శాఖ భూములకు పాస్ పుస్తకాలను తయారు చేస్తామని తెలిపారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు అభద్రతభావానికి గురి కాకుడదన్నారు. కొండ దంపతులు మొదటి నుంచి వెన్నంటి ఉన్న కార్యకర్తలను కడుపులో పెట్టి చూసుకుంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు కొత్త పాత అనేది లేకుండా సామరస్యంగా ఉండాలని సూచించారు.

అధిక మెజారిటీతో ఎంపీ సీటు గెలుస్తాం

అసెంబ్లీ ఎన్నికల ఫలితాల కంటే మరింత మెజారిటీతో వరంగల్ పార్లమెంట్ సీటును గెలుస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. కొండా మురళి నాయకత్వం ఎలా ఉంటుందో ప్రజలకు తెలుసని, ఎప్పుడు ప్రజల్లోనే ఉంటామని తెలిపారు. రేపటినుంచి ప్రజా సమస్యల కోసం వరంగల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తెరిచే ఉంటుందన్నారు. 2025



జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కొండ మురళి బరిలో ఉంటారని తెలిపారు. అలాగే రాబోయే ఎన్నికల్లో కొండా సుస్మిత పటేల్ రాజకీయంగా ఎదగడం కోసమే ఆమె ప్రజల్లో మమేకమవుతుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పరకాల నియోజకవర్గం నుంచి అవకాశం వచ్చినా సమయం తక్కువగా ఉండటంతో సీటు వదులుకున్నామని తెలిపారు. యువతకు, మహిళలకు ఎంప్లాయిమెంట్ జనరేషన్ చేయడానికి సుస్మితపటేల్ పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, మీసాస ప్రకాశ్, కార్పొరేటర్లు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ హోరు-పల్లెల్లో బెట్టింగుల జోరు

మొదటి పేజీ తరువాయి :

విజయం ఖాయమనుకుని బూకీలు కాయ్ రాజా...కాయ్ అంటూ బెట్టింగ్‌లు జరిపారు.బుధవారం జరిగిన హైదరాబాద్ మ్యాచ్‌పై భారీగా బూకీలు బెట్టింగ్‌లు జరిపారు.కాగా,ఐపీఎల్ సీజనంతా కోట్లాది రైపాయలు బెట్టింగ్‌లు జరుగుతున్నట్లు తెలిసింది.ఐపీఎల్‌ను క్యాష్ చేసుకుంటున్నారు. బెట్టింగ్ రాయుళ్లు,మ్యాచ్‌లపై పందేలు జోరుగా కాస్తున్నారు.ముఖ్యంగా యువత, విద్యార్థులు, ఉద్యోగులను బెట్టింగ్ మాఫియా లక్ష్యంగా చేసుకుంటోంది.బంది బంతికీ,ఓవర్ ఓవర్‌కు,మ్యాచ్ విజేతలపై బెట్టింగులు కాయిస్తున్నారు.క్రికెట్ బుకీల వలలో చిక్కుకుంటున్న యువకులు అప్పులు చేసి మరీ బెట్టింగులు కాస్తూ ఉన్నది పోగొట్టుకుంటున్నారు.

# పేలుడు పదార్థాలు రవాణా చేస్తున్న ఇద్దరు అరెస్ట్

మొదటి పేజీ తరువాయి :

పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో అక్రమ పేలుడు పదార్థాల రవాణకు తావులేదని అక్రమాలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అక్రమ రవాణా చేస్తున్న నేరస్థులను పట్టుకోవడంలో పాల్గొన్న మరిపెడ ఎస్సై తాహెర్‌బాబా, పోలీస్ సిబ్బంది క్రాంతికుమార్, వెంకన్నలను అభినందించారు. ఈ సమావేశంలో అధనపు ఎస్పి చెన్నయ్య, తొర్రూరు డిఎస్పి, మరిపెడ సిఐ పాల్గొన్నారు.

# చిన్నారులకు సాంప్రదాయ రీతిలో హోలీ వేడుకలు

**-ఈతరం వారికి పాత పద్ధతిలో పండుగలు జరిపించి చూపడం ప్రశంసనీయం**

**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండల కేంద్రంకు చెందిన బుడుమ సత్యనారాయణ పద్మ దంపతుల నివాస గృహంలో వారి మనుమడు అగస్త్యరాం మనమరాలు అద్యలకు ఈ వేడుక జరిపారు. బుడుమ నవీన్ దివ్యల కూతురు ఆద్యకు, బుడుమ నిశాంత్ మానసల కొడుకు అగస్త్య రామ్‌లకు ఈ సంబరాలు జరిపారు. బాబాయ్ బుడుమ యశ్వంత్‌తో పాటు కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమం ఉత్సాహంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా అలంకరించిన ప్రదేశంలో చిన్నారులకు బతిస పేర్లను మెడలో వేసి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ రంగుల పూశారు. చిన్నారులు సైతం ఎంతో ఆనందంగా పాల్గొన్నారు. ఈ తంతును నేరుగా చూసిన సోషల్ మీడియాలో చూసిన వారందరూ ప్రత్యేకంగా అభినందిస్తూ సాంప్రదాయంగా చిన్నారులకు హోలీ పండుగ చేయడం అభినందనీయమని, ప్రస్తుత తరం వారికి పాత పద్ధతి సాంప్రదాయాలు చూపిస్తూ తెలియజేయడం సంతోషకరమైన విషయం అన్నారు. కాగా బుడుమ సత్యనారాయణ పద్మ కుటుంబ సభ్యులు గతంలో ప్రపంచ క్రికెట్ కప్ సమయంలో ప్రత్యేక అలంకరణ, అయోధ్య శ్రీరామ నిద్ర




ప్రాణ ప్రతిష్ట సందర్భంగా అయోధ్య నమ్మూ నాతో ఊరేగింపు, శ్రీరాముని వేషాధారణ, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహాత్మా గాంధీ వేషధారణ ఇలా అనేక విషయాలను గుర్తు చేస్తూ చిన్నారులను ప్రత్యేకంగా అలంకరించి ఆదర్శిలయ్యారు.

# గుండెగోని మైసయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

**-నాగం వర్షిత్ రెడ్డి**

నల్లగొండ అర్బన్, మార్చి 27, ప్రభాతవార్త:-

గుండె గోని మైసయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజేపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడీ మనోహర్ రెడ్డి, జిల్లా అద్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి తెలిపారు. బుధవారం గుండెగని మైసయ్య 25వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ప్రకాశం బజార్‌లోని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాటా్లడుతూ మైసయ్య తాను నమ్మిన సిద్ధాంతం కోసం అనుక్షణం పనిచేశారని తెలిపారు. నేటి యువత మైసయ్య ఆశయ సాధన కోసం పని చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర నాయకులు గుండెగోని భరత్, శ్రీను, నాగరయ్య, బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గార్లపాటి జితేంద్ర కుమార్, కన్మంత రెడ్డి శ్రీదేవి రెడ్డి, నూకల వెంకట నారాయణ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

చింతలపాలెం మార్చి 27 ప్రభాతవార్త

ప్రస్తుతం రోజు రోజుకు పెరిగిపోతున్న ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలపట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి బంధువులకు, స్నేహితులకు వివరించాలని చింతలపాలెం ఎస్ఐ సైదిరెడ్డి అన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళల భద్రత, రక్షణ, సైబర్ క్రైం, ఆన్‌లైన్ మోసాలు అంశాలపై బుధవారం మండలకేంద్రంలోఅంబేద్కర్ చౌరస్తా వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు, విద్యార్థినిల రక్షణ కోసమే షీ టీంలు ఉన్నాయని, మహిళల భద్రత, రక్షణకు 100 డయల్, సోషల్ మీడియా, ఓటిపి, ఫ్రాడ్స్, సైబర్‌నేరాలు, టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి వివరించారు. సెల్‌ఫోన్ వలన కలిగే అనర్థాలపై, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు సూచించారు. ఈ కార్య క్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలుపాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా కూలీలకు గాయలు



ప్రభాతవార్త కన్నాయిగూడెం

బుట్టాయిగూడెం మూలమలుపు వద్ద మిర్చీ కోతకు వెళ్ళి వస్తున్నా కూలీల ట్రాక్టర్ బోల్తా పడింది.కూలీలలో ఇద్దరు వ్యక్తుల చేతులు విరిగినాయి.మిగతా కూలీలాకు తీవ్ర గాయల య్యాయి.భాదితులను వెంటానే ఏటూర్ నాగారం ప్రభుత్వ అసుపత్రి కి తరలించారు.ట్రాక్టర్ డ్రైవర్ అతివేగంగా రావడం వలననే ట్రాలి గోతిలోపడి ప్రమాదానికి కారణమని భాధితులు ఆరోపిస్తున్నారు.ప్రమాదంలో ఏలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో బుట్టాయిగూడెం గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

# కుటుంబ కలహాలతో భార్యాభర్తల ఆత్మహత్య

జనగామ, మార్చి27 ప్రభాతవార్త :

కుటుంబ కలహాలతో భార్యాభర్తలు పెట్రోల్‌పోసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం అర్ధరాత్రి జనగామలో చోటుచేసుకుంది. జనగామ జిల్లాకేంద్రంలోని జయశంకర్‌నగర్‌లో కుటుంబ కలహాలతో భార్యాభర్తలు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తమిళనాడు రాష్ట్రానికి చెందిన సెల్వరాజు, ఆయన భార్య భాగ్యలక్ష్మీ 25ఏళ్లక్రితం బతుకుదెరువుకోసం జనగామకు వచ్చి వుడ్‌ప్యాకింగ్ పావడాల వ్యాపారంతో స్థిరపడ్డారు. ఇటీవల వారి కుటుంబంలో కలహాలు ఏర్పడ్డాయి. దీంతో మంగళవారం అర్ధరాత్రి దంపతులు ఇద్దరూ ఒంటిపై పెట్రోల్‌పోసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈసమాచారం అందుకున్న జనగామ ఏసీపీ దామోదర్‌రెడ్డి, సీఐ



రఘుపతిరెడినడ సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈమేరకు పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## గుడుంబా స్థావరాలపై విస్తృత దాడులు

గార్ల, మార్చి27 ప్రభాతవార్త:

మండల పరిధిలోని పలు గ్రామాలలో ఎక్సైజ్‌పోలీసుల ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై విస్తృతంగా దాడులు నిర్వహించి బెల్లం పానకం ధ్వంసం, నాటుసారా పట్టుకొని ఒకరిపై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో బుధవారం జరిగింది. ఎక్సైజ్ పోలీస్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం లోక్‌సభ ఎన్నికల కోడ్ నిబంధనలో భాగంగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల పరిధి అంజనాపురం, బుద్దారం, పెద్దకిష్టాపురం, గుంపెళ్ళగూడెం, పలు గ్రామాలలో హైదరాబాద్ ఎస్టిఎఫ్ టీం, మహబూబాబాద్ ఎస్‌హెచ్‌ఓ టీం సంయుక్తంగా గుడుంబా స్థావరాలపై విస్తృతంగా దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. దాడుల్లో 1000 లీటర్ల బెల్లం పానకను ధ్వంసం చేయడం జరిగిందని, 10లీటర్ల నాటుసారా స్వాధీనంతో పాటు ఒక్కరిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ శ్రీధర్, ఎస్సైలు మౌనిక, పోలీస్‌సిబ్బంది, తదితరులున్నారు.



గార్ల ఎస్సై ఆధ్వర్యంలో గుడుంబా స్థావరంపై దాడులు:

మండల పరిధి శేరిపురం గ్రామంలో ఎస్సై ఎస్ జీనత్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో దాడులు నిర్వహించి 2వేల రూపాయల విలువ చేసే 2లీటర్ల నాటు పట్టుకొని సంబందిత వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

హసన్ పర్తి ప్రభాతవార్త:

మంగళవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీకొని ఒకరు మృతి చెందినట్లు స్థానిక సీఐ సురేష్ తెలిపాడు. పోలీసుల వివరణ ప్రకారం హనుమకొండ నుంచి కరీంనగర్ వైపు వెళుతున్న సిమెంటు లారీలో, కరీంనగర్ నుంచి హనుమకొండ వైపు వస్తున్న మరో లారిని హసన్‌పర్తి ఎల్లమ్మ టెంపుల్ వద్ద ఢీ కొట్టడంతో సూర్యాపేట జిల్లాకు మఠంపల్లి మండలం భిలాయి నాయక్ తండాకు చెందిన బానోత్ మోహన్(40) అక్కడికక్కడే మృతి చెందగా, మరో లారీ డ్రైవర్ మంచిర్యాల జిల్లా లక్షెట్ పేట్ మండలంకు చెందిన గాడెం మనోహర్ తీవ్రంగా గాయపడి ఎంజిఎం ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్నట్లు ఆయన తెలిపాడు. అర్ధరాత్రి సుమారు ఒంటిగంట ప్రాంతంలో రోడ్డుపై గేదలు ఉండడంతో వాటిని రక్షించే క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. జాతీయ రహదారిపై రెండు లారీలు అడ్డంగా ఉండడంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడింది. స్థానిక ఎస్సై అశోక్, రాజు, ఏఎస్ఐ జనార్ధన్‌లో క్రమించి మృతదేహాన్ని ఎంజీఎంకు పంపించి ట్రాఫిక్ అంతరాయాన్ని తొలగించారు. మృతుడు బానోతు మోహన్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సురేష్ తెలిపారు.

## లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేయాలి

నాగారం, మార్చి 27, ప్రభాతవార్త:-

నాగారం మండల పరిధిలోని డీకొత్తపల్లి స్టేజి సమీపంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరైన లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేయాలని బుధవారం లబ్ధిదారులు తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. అనంతరం



తాసిల్దార్ బ్రహ్మయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండ్లు మంజూరై చాలా రోజులు అయినప్పటికి ఇండ్ల పట్టాలు అందజేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. త్వరగా ఇళ్ళ పట్టాలు అందజేయకపోతే ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ వెంకన్న, దోమల పెళ్లి గోవర్ధన్ పడిశాల వెంకటేష్, దందోలు మహేష్, దేవరకొండ ఎల్లయ్య, నరసయ్య రజిత తదితరులు పాల్గొన్నారు.

## తోపుచర్లలో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

మాడ్గులపల్లి ప్రభాతవార్త:



మండలంలోని తోపుచర్ల గ్రామంలో బుధవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్టా శ్రీనివాస్ రెడ్డి, వల్లపుదాస్ శంకర్, యేసు, రాములు, అశోక్‌లతో పాటు సోమయ్య, ఆశయ్య, శంకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ఉరివేసుకొని వృద్ధుడి ఆత్మహత్య

కాటారం, మార్చి 27, ప్రభాతవార్త



కాటారం మండలం ఒడిపిల వంచలో పొన్న వెంకటస్వామి (70) అనే వృద్ధుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. జీవితం పై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తుంది.ట్రాక్టర్ బోల్తా కూలీలకు గాయలుప్రభాతవార్త కన్నాయిగూడె బుట్టాయిగూడెం మూలమలుపు వద్ద మిర్చీ కోతకు వెళ్ళి వస్తున్నా కూలీల ట్రాక్టర్ బోల్తా పడింది.కూలీలలో ఇద్దరు వ్యక్తుల చేతులు విరిగినాయి.మిగతా కూలీలాకు తీవ్ర గాయలయా ్యయి .భాదిత ులను వెంటానే ఏటూర్ నాగారం ప్రభుత్వ అసుపత్రి కి తరలించారు.ట్రాక్టర్ డ్రైవర్ అతివేగంగా రావడం వలననే ట్రాలి గోతిలోపడి ప్రమాదానికి కారణమని భాధితులు ఆరోపిస ్తున్నారు.ప్రమాదంలో ఏలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో బుట్టాయిగూడెం గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## ట్రాక్టర్ బోల్తా కూలీలకు గాయలు

ప్రభాతవార్త కన్నాయిగూడెం

బుట్టాయిగూడెం మూలమలుపు వద్ద మిర్చీ కోతకు వెళ్ళి వస్తున్నా కూలీల ట్రాక్టర్ బోల్తా పడింది.కూలీలలో ఇద్దరు వ్యక్తుల చేతులు విరిగినాయి.మిగతా కూలీలాకు తీవ్ర గాయల య్యాయి.భాదితులను వెంటానే ఏటూర్ నాగారం ప్రభుత్వ అసుపత్రి కి తరలించారు.ట్రాక్టర్ డ్రైవర్ అతివేగంగా రావడం వలననే ట్రాలి గోతిలోపడి ప్రమాదానికి కారణమని భాధితులు ఆరోపిస్తున్నారు.ప్రమాదంలో ఏలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో బుట్టాయిగూడెం గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్

పాలకుర్తి, మార్చి27 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలంలోని ముత్తారం వాగు, దర్దెపల్లి గ్రామాల నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను సీజ్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ ప్రసన్నకుమార్ తెలిపారు. ఎవరైనా ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## శ్రీ విశాలాక్షి సమేత కాశీ విశ్వనాదేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కళ్యాణం

శాలిగౌరారం ప్రభాతవార్త:

శాలిగౌరారం మండలం గురజాల గ్రామంలో మూసీ నది ఒడ్డున 400 సంవత్సరాలపూర్వం వెలసిన శ్రీ విశాలాక్షి సమేత కాశీ విశ్వనాదేశ్వర స్వామి పున:విగ్రహ ప్రతిష్ట, ధ్వజ స్తంభ ప్రతిష్ట, స్వామివారి కళ్యాణం భక్త జన సమూహం మధ్య కన్నుల పండుగగా జరిగింది. ఈ ఆలయంలో గణపతి, సుబ్రమణ్య, వీరభద్ర, చండీశ్వర్, నవగ్రహ, సర్ప(నాగదేవత) మూర్తులను వేద మంత్రాల మధ్య ప్రతిష్టించారు. విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ట చేసిన అనంతరం మహాపూర్ణహుతి తదితర పూజలు చేశారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి కళ్యాణంనకు తాలంబ్రాల బియ్యం తీసుకవచ్చి సమర్పించారు. చైత్ర ఫౌండేషన్ చైర్మెన్ యంగలి రామకృష్ణ గౌడ్ పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి విరాళాలు ఇచ్చిన దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామపురోహితులు కొడవటికంటి సుబ్రమణ్యశర్మ, మాజీ సర్పంచులు మారం వేణుగోపాల్ రెడ్డి, గూని మల్లయ్య, ఎంపీటీసీ నక్క శంకరమ్మ, మల్లేష్, కోక యాదయ్య, ఆలయ కమిటీ సభ్యులు పొన్నెబోయిన వెంకన్న, యల్మకంటి యాదయ్య, అలకుంట్ల కృష్ణ, పనికర కమలాకర్, అలకుంట్ల వెంకన్న, యల్మకంటి వీరయ్య, ముత్యాల వెంకన్న, నిమ్మనగోటి అంతయ్య, నిమ్మనగోటి శ్రీనివాస్, నాగరాజు, మారోజు వెంకటాచారి, తొగిటి నర్సింహ్మ చారి, యల్లయ్య దాతలు పాల్గొన్నారు.

# బీరన్న కొలుపు కార్యక్రమంలో పాల్గొన్న దుద్దిల్ల శ్రీనుబాబు

**- ఒగ్గు కథను వీక్షించిన దుద్దిల్ల శ్రీను బాబు**

కాటారం, మార్చి 27, (ప్రభాతవార్త)

అందరికి సకల శుభాలు కలిగి, బీరన్న స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి కలిగి ఉండాలని శ్రీపాద ట్రస్టు చైర్మన్, రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీనుబాబు అన్నారు. యాదవ కులస్థుల ఆరాధ్య దైవమైన బీరన్న స్వామిని కాటారం మండల కేంద్రంలోని గారేపల్లిలో గల బీరన్న కొలుపు కార్యక్రమంలో శ్రీను బాబు యాదవ కులస్తులతో కలిసి పాల్గొన్నారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండి, పాడి పంటలు పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో క్షేమంగా ఉండాలి అని బీరన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు



దుద్దిల్ల శ్రీను బాబు వెల్లడించారు. అనంతరం ఒగ్గు కథ ను స్థానిక ప్రజలతో మమేకమై ఒగ్గు కథ ను శ్రీను బాబు వీక్షించారు. కార్యక్రమంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరితో పాటు కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, యాదవ కులస్థులు పాల్గొన్నారు.




## పార్థీవ దేహానికి నివాళులర్పించిన మంత్రి శ్రీధర్ బాబు

కాటారం, మార్చి 27, (ప్రభాతవార్త)



హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో కాటారం మండలం విలాసాగర్ గ్రామ మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అందే సత్యనారాయణ భార్య అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థీవ దేహానికి రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## వైభవంగా నాభిశీల, జీవద్వజస్థంభ ప్రతిష్ట మహోత్సవం

గార్ల, మార్చి27 (ప్రభాతవార్త):



మండల పరిధి గోపాలపురం గ్రామంలో గ్రామకమిటి ఆద్వర్యంలో శీతలపరమేశ్వరి (నాభిశీల) పున:ప్రతిష్టతో పాటు ఆలయాల జీవద్వజస్థంభ మహోత్సవ కార్యక్రమాలు ఎంతో వైభవంగా నిర్వహించడంతో గ్రామంలో పెద్దపండుగ వాతావరణం సంతరించుకుంది. గ్రామంలో యాగశాలలు నిర్మించి వేదపండితులు చల్లా రామశాస్త్రీ బృందం గ్రామప్రజలచే ప్రత్యేక పూజలు, హోమాలు, మహిళలచే సామూహిక కుంకుమ పూజలు భక్తి శ్రద్దలతో గతరెండు రోజులు నుండి నిర్వహించడం జరుగుతుంది. ముత్యాలమ్మ తల్లి, ఆంజనేయస్వామి, శ్రీలక్ష్మీతిరుపతమ్మ ఆలయాలలో జీవద్వజస్థంభ ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ఎంపి మాళోత్ కవిత, ఇల్లందు మాజీఎమ్మెల్యే బాణోత్ హరిప్రియానాయక్, జిల్లా, మండల బిఆర్‌ఎస్ నాయకులతో కలిసి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీఎంపి పోరిక బలరాంనాయక్, ఎంపిపి భట్టు నాగరాజు, జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, ఎంపిటిసిలు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి, భారతీయ జనతాపార్టీ ఎంపి అభ్యర్థి అజ్మీర సీతారాంనాయక్, జిల్లా మండల నాయకులతో కలిసి వేర్వేరు కార్యక్రమాలలో ప్రత్యేక పూజాకార్యక్రమాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. గ్రామంలో పాడిపంటలు, పశుసంపద ప్రజల ధనధాన్యాలు, ఆయురారోగ్యాలతో పిల్లలు అందరు సుఖసంతోషాలతో జీవనం సాగించాలని గ్రామస్తులు కోరుకున్నారు. అనంతరం గ్రామంలో మహాఅన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామప్రజలు, గ్రామకమిటి, ఎంపిటిసిలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులున్నారు.

## బీఎస్పీ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జీగా శనిగరపు రాజు

పరకాల, మార్చి 27, (ప్రభాతవార్త)



బీఎస్పీ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జీగా శనిగరపు రాజును నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ బహుజన సిద్ధాంత కర్త మంద ప్రభాకర్ తెలిపారు. నడికూడ మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన శనిగరపు రాజు పార్టీలో చురుకుగా పనిచేస్తుండడంతో ఆయన సేవలు గుర్తించి పార్లమెంట్ ఇంచార్జీగా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శనిగరపు రాజు మాట్లాడుతూ పార్లమెంట్ బాధ్యతను స్వీకరిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు తనపై నమ్మకంతో పార్లమెంట్ ఇంచార్జీగా బాధ్యతను ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ రానున్న లోక్ సభ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని గెలుపు దిశగా తీసుకెళ్తూ,బహుజన రాజ్యాధికార పోరాటంలో తన వంతు కృషి చేస్తానని తెలిపారు. బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి నాయకత్వంలో భారత రాజ్యాంగ రక్షణ పోరాటంలో భాగస్వామ్యమవుతున్నందుకు గర్వపడుతున్నానన్నారు. తన నియామకానికి సహకరించి,వెన్నంటి ఉండి బలపరిచిన రాష్ట్ర, జిల్లా అసెంబ్లీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్నికల్లో కాంగ్రెస్ 14 ఎంపీ సీట్లు కైవసం

**-12వ వార్డు కౌన్సిలర్ బండి రాణి సదానందం గౌడ్**

పరకాల, మార్చి 27, (ప్రభాతవార్త)



రాష్ట్రంలో 17 ఎంపీ స్థానాల్లో కనీసం 14 స్థానాల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించబోతుందని 12వ వార్డు కౌన్సిలర్ బండి రాణి సదానందం గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజల ఆధా ర అభిమానులతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విజయంగా వంద రోజుల పాలన పూర్తి చేసుకుందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలిరోజే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 6 గ్యారంటీలలో 2 గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేశారని అన్నారు. రాష్ట్రంలో మహిళలు రూపాయి ఖర్చు లేకుండా ఆర్టీసీ బస్సుల్లో ఎక్కడైనా తిరిగే వెసులుబాటు ఒక రికార్డు అన్నారు. దాంతో పాటు మరో 3 గ్యారంటీలు రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు అమలు చేస్తున్నారని అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే తత్వం కాంగ్రెస్‌కు మాత్రమే దక్కుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం ప్రజలతో ఉంటూ ప్రజలతో మమేకమై అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో వేల మందికి ఉద్యోగ నియామకాల పత్రాలను అందజేశారని గుర్తుచేశారు. తొమ్మిదిన్నరేండ్లుగా ఏనాడు డీఎస్సీ మాట ఎత్తని మాజీ సీఎం కేసీఆర్ నిరుద్యోగుల ఆగ్రహానికి గురయ్యారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన వెంటనే 11501 టీచర్ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. కేవలం మత ప్రాతిపదికన ప్రజల మనోభావాలను ఆసరగా చేసుకొని ఓట్లు దండుకోవాలని బీజెపి చూస్తుందని తెలిపారు. యువతను మతం ఉచ్చులో దింపి సునాయాసంగా ఓట్లు కొల్లగొట్టాలని ఆశతో ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు ఇస్తున్న గ్యారెంటీలతో పాటు రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు వీటన్నింటినీ తిప్పి కొడతాయన్నారు. నియోజకవర్గంలో 3500 మందికి ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలు ప్రభుత్వం ఉచితంగా ఇవ్వడం ఒక చారిత్రాత్మక నిర్ణయమన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇండ్ల స్థలాల్లో అవినీతి జరిగిందని పథకాన్ని ఆపేశారని, డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని మాయమాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టడం తప్ప సక్రమంగా అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. అందుకే ఆ పార్టీని ప్రజలు తిరస్కరించారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఏనాడు మొదటి తారీఖును జీతాలు ఇచ్చిన పాపాన పోలేదని ఆ సమస్యను తీర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. రాష్ట్రంలో అనుభవజ్ఞులైన పటిష్టమైన మేధావి వర్గం మంత్రులుగా ఉన్నారని ఎవరి పని వాళ్లు చేసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని ఆయన వైపే ప్రజలందరూ ఉండి కాంగ్రెస్‌ను గెలిపించుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు.

## వీగిపోయిన తాడిచెర్ల సొసైటి చైర్మన్ అవిశ్వాసం

**- ఉత్కంఠకు తెర**

**న్యాయం గెలిచింది : చెప్యాల రామారావు**

మల్హర్ రావు, మార్చి 27, (ప్రభాతవార్త)



మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పదవి పై కొనసాగుతున్న ఉత్కంఠకు బుధవారం తెరపడింది. గత నెలలో చైర్మన్ చెప్యాల రామారావుపై పాలకవర్గ సభ్యులు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా నిన్న బలపరీక్ష నిరూపణకు సమయం కేటాయిస్తూ జిల్లా సహకార అధికారి శైలజ ఉత్తర్వులు జారీ చేశారు. కానీ అనివార్య కారణాలవల్ల బుధవారం ఉదయం 11 గంటలకు సంఘం కార్యాలయానికి చేరుకున్న జిల్లా సహకార అధికారి ఉత్తర్వుల్లో పేర్కొన్న సమయం గడిచే వరకు కార్యాలయంలో ఎదురు చూశారు. కానీ అప్పటికి సభ్యులు ఎవరు సమావేశానికి హాజరు కాకపోవడంతో అవిశ్వాసం వీగిపోయినట్టుగా ప్రకటించారు. దీంతో గత చైర్మన్ చెప్యాల రామారావు పూర్తి పదవీకాలంలో కొనసాగనున్నారు,

## నీటి సరఫరాకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

గ్రామాల్లో తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులతో తాగునీటికి సంబంధించి సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా వివిధ పనులపై బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాకు చెందిన అన్ని మండలాల్లో గ్రామాల్లో త్రాగునీటి సరఫరాకి సంబంధించి బోర్లు, చేతిపంపులు, మోటార్లు, పైప్‌లైన్ల మరమ్మత్తులు, మిషన్ భగీరథ నీటిసరఫరా, తదితర అంశాలపై గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సరఫరాకు సంబంధించి అధికారులను అప్రమత్తంగా ఉండాలన్నారు. తాగునీటి సరఫరాకు ఎక్కడ కూడా ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైనా సమస్య తలెత్తితే సత్వరమే పరిష్కరించే విధంగా అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటి సరఫరాకు సంబంధించి పురోగతిలో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ డీఈలు ఈ.సునీత, శ్వేత, చంద్రునాయక్, జీవన్‌ప్రకాష్, శ్రీనివాస్, జిల్లాలోని మండలాల ఏఈలు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరుపై అవగాహన

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో సెక్టార్ అధికారులను ఎన్నికలలో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల(ఈవీఎంల) పనితీరుపై బుధవారం సాయంత్రం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని సెక్టార్ అధికారులకు పోలింగ్ తేదిన ఈవీఎంల (కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివిప్యాట్) పనితీరు, ఏ విధంగా నిర్వహించాలనే వివిధ అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. పోలింగ్ రోజున మాక్ పోల్ మొదలుకొని పోలింగ్ అనంతరం సెక్టార్ అధికారులు నిర్వర్తించే విధులను గురించి ట్రైనర్లు అవగాహన కల్పించారు. సెక్టార్ అధికారులను



మోడల్ ఈవీఎంలతో వాటి పనితీరు గురించి ప్రత్యక్ష అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేషన, మాస్టర్ ట్రైనర్లు భాస్కర్‌రెడ్డి, రవి, రాంబాబు, పృద్వి, శివకోటి, శ్రీధర్, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## స్వీప్ కార్యచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలి

**-జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పీ.ప్రావీణ్య**

ప్రభాతవార్త-బాలసముద్రం:



ఓటర్లను చైతన్య పరుచుటకు రూపొందించిన జిల్లా స్వీప్ కార్యచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి పి.ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో స్వీఫ్ కార్యక్రమాల కార్యచరణపై సంబంధిత నోడల్ ఆఫీసర్లతో జరిగిన సమావేశంలో కలెక్టర్ పాల్గొని సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఓటర్లను చైతన్య పరుచుటకు రూపొందించిన కార్యచరణ ప్రణాళిక అమలు చేయాలని ముఖ్యంగా జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లోని గత అసెంబ్లీ ఎన్నికల్లో తక్కువ ఓటింగ్ శాతం జరిగిన అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి ఓటర్లను ఆకర్షించే విధంగా వినూత్న కార్యక్రమాల ద్వారా ఓటింగ్ శాతాన్ని పెంటుచలకు చర్యలు తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో స్వీఫ్ జిల్లా నోడల్ అధికారి భ్యాలక్ష్మి, డిపిఆర్‌వో అయూబ్‌అలీ, డిఈఇఓ వాసంతి, జిఎం ఇండస్ట్రీస్ నరసింహమూర్తి, డీపివో కల్పన, ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సిరిసిల్ల రాజయ్య

హసన్ పర్తి ప్రభాతవార్త:

హసన్ పర్తి మండల కేంద్రంలో ఎంతో వైభవంగా నిర్వహించబడుతున్న శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని బుధవారం రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య స్వామి వారి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నాడు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంలో గుట్ట ప్రాంగణంలోకి చేరుకున్న రాజయ్యను ఉత్సవ కమిటీ సభ్యులు ఆరెల్లి వెంకటస్వామి, పెద్దమ్మ సురేష్, కనుపర్తి రాజు, సాయిచరణ్ పటేల్, వింజమూరి రమణాలు సాదరంగా ఆహ్వానించి స్వాగతం పలికారు. వేద పండితుల వేదోచరణల మధ్య ఆలయ ఈవో కిషన్‌రావు రాజయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ.. గతంలో తాను పార్లమెంటు సభ్యుడిగా ఉన్న సమయంలో వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొంది ఆలయ అభివృద్ధికి కృషి చేశానని, ఇప్పుడు సైతం అదేవిధంగా ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపాడు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతరాజు ప్రభాకర్, జున్ను రవిందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రగట్టు జాతరలో మహా అన్నదానం

హసన్ పర్తి ప్రభాతవార్త:



మూడు రోజులుగా ఎంతో వైభవంగా నిర్వహించబడుతున్న శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో సక్సేన సేవా సమితి సభ్యులు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో పాల్గొనుటకు తరలివస్తున్న విశేష భక్తి జనానికి ఉడతా భక్తిగా సక్సేన భక్తి మండలి సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అదే క్రమంలో బుధవారం ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని సక్సేనా సేవ సమితి సభ్యులు నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సక్సేనా సేవా సమితి సభ్యులు పాపిశెట్టి వెంకటేశం, షట్కూరి సంతోష్, శీలం పృధ్వీరాజ్, కందుకూరి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ

పరకాల, మార్చి 27, ప్రభాతవార్త

కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హన్మకొండలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వరంగల్ జిల్లా రైతుబంధు మాజీ కో ఆర్డినేటర్ బొల్లే భిక్షపతి బుధవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా భిక్షపతి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. చల్లా ధర్మారెడ్డి వెంట నడికూడ మండల అధ్యక్షుడు దురిషెట్టి చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

## డిపో ఆదాయం పెంచడానికి ప్రజలందరు కృషి చేయాలి

ప్రభాతవార్త- బాలసముద్రం:



వరంగల్ వన్ డిపో ఆదాయం పెంచడానికి కార్మికులందరు కృషి చేయాలని డిపో మేనేజర్ వంగాల మోహన్‌రావు అన్నారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ ఆదేశాల మేరకు బుధవారం వరంగల్ వన్ డిపోలో ఆర్టీసి కార్మికులకు డిపో మేనేజర్ వంగాల మోహన్‌రావు చేతుల మీదుగా కార్మికులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణి జరిగింది. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ఆర్టీసి కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ డిపో ఆదాయాన్ని పెంచడానికి మరింత కృషి చేయాలని రాభోయే వేసవి కాలంలో మరింత ట్రాఫిక్ దృష్ట్యా బస్సులను కూడా పెంచడానికి ప్రయత్నిస్తున్నామని ఇదే సందర్భంలో ఆదాయాన్ని పెంచి మన డిపోకి మంచి పేరు తేవాలని ఆదాయం పెరిగితే కార్మికులకు మరింత లాభం చేకూరుతుందని ఆయన అన్నారు. ఈ మజ్జిగ వితరణ కార్యక్రమం వేసవికాలం మొత్తం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్, సూపర్‌వైజర్లు కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్‌లు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ పేరుతో అధికార దుర్వినియోగం చేసింది బిఆర్ఎస్

**-కేటిఆర్ మాటలు తగ్గించుకుంటే మంచిది**

**-గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి**

ప్రభాతవార్త-బాలసముద్రం:

రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ పేరుతో అధికార దుర్వినియోగం బిఆర్ఎస్ చేసిందని ఫోన్ ట్యాపింగ్ అంశం కేంద్రం పరిధిలోకి వస్తుందని కేటీఆర్ మాటలు తగ్గించుకుంటే మంచిదని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ హంటర్ రోడ్ సత్యం కాన్వెన్షన్ హాల్‌లో బిజెపి వరంగల్ పార్లమెంట్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్, ఎమ్ఐఎం ఒక్కటి అని కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ధి పొందింది. ఇప్పుడు అదే ఎంఐఎంతో కాంగ్రెస్ వంత పడుతుందన్నారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి భారీ మెజారిటిలో గెలుస్తుంది. ఆరూరి రమేష్ మాట్లాడుతూ... కేంద్ర



ప్రభుత్వం ఇచ్చిన నిధులతో జరిగిన అభివృద్ధి ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారు. మోడీ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి ప్రపంచం చూస్తుంది. మోడి నాయకత్వంలో ఈ సారి 400 సీట్లు దాటడం ఖాయం. వరంగల్‌లోను బిజెపి ఎంపీగా కచ్చితంగా గెలుస్తాం. ఉమ్మడి వరంగల్ జిల్లాకు కాజిపేట వ్యాగన్ పరిశ్రమ, గిరిజన యూనివర్సిటీ వచ్చింది. ఇంకా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, మామునూర్ ఎయిర్‌పోర్టు ఎడ్యుకేషన్ హబ్‌గా వరంగల్‌ను తీర్చిదిద్దుతాం. ఎస్సీ వర్గీకరణ మోడీతోనే సాధ్యమన్నారు. దేశంలోని అన్ని వర్గాలు మోడి నాయకత్వంలో అభివృద్ధి సాధిస్తుందన్నారు. 1984లో బిజెపి 2 సీట్లు గెలిచినప్పుడు. వరంగల్ ఒకటే. మళ్లీ ఇప్పుడు 2024లో 400 సీట్లలో ఒకటిగా ఉంటంది. మాజీ ఎమ్మెల్యే మర్తినేని ధర్మారావు మాట్లాడుతూ కాంగ్రెస్ మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో పొరపాటున గెలిచింది. బిఆర్ఎస్ మీద కోపంతో కాంగ్రెస్ వేసారు కానీ కాంగ్రెస్ మీద ప్రేమతో కాదన్నారు. కానీ కాంగ్రెస్ పాలన కూడా బిఆర్ఎస్‌లాగే ఉందన్నారు. అదుకే ఈ సారి మోడి పాలనకు ఓటు వేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారు. దేశంలోని 80 కోట్ల మంది పేదలకు ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్న మోడికి ప్రజలు ఓటు వెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ డా.టి.రాజేశ్వర్‌రావు, వరంగల్ పార్లమెంట్ ప్రభారి డా.వి.మురళీధర్‌గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, గురుమూర్తి, శివకుమార్, రావుల కిషన్, రత్నం సతీష్‌షా, మురళీధర్‌రెడ్డి, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, కొలను సంతోష్‌రెడ్డి, ఆర్‌పి.జయంత్‌లాల్, కొండి జితేందర్‌రెడ్డి, దేశిని సదానందంగౌడ్, బాకం హరిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సర్వ సభ్య సమావేశం ఏర్పాటు

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండల కేంద్రంలో ది విశాల సహకార బ్యాంకులో నేడు సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు అధ్యక్షులు శ్రీపతి రవీందర్ గౌడ్, కార్యదర్శి జానగాని తిరుపతి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత మహాసభలో 29.09.2023 తీర్మానం ఆమోదించుట గురించి 2024 జమలు, ఖర్చులు ఇతరములు ఆమోదించుట గురించి సమావేశం పాలకవర్గం అనుమతితో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు సభ్యులు 11:30 గంటలకు విశాల సహకార సంఘంలో హాజరు కావాల్సిందిగా కార్య నిర్వహణ అధికారి జనగాని తిరుపతి ఈ సందర్భంగా పత్రికకు తెలియజేశారు.

# సర్వీసులో ఉన్న టీచర్లకు ప్రత్యేక టెట్ నిర్వహించాలి

### ఎస్టీయు జిల్లా అధ్యక్షులు శిరుప సతీష్ కుమార్
### ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్





ములుగు, మార్చి 27, ప్రభాతవార్త :

సర్వీసులో ఉన్న టీచర్లకు ప్రత్యేక టెట్ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్టీయు ములుగు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శిరువ సతీష్ కుమార్, ఏళ్ల మధుసూదన్ డిమాండ్ చేశారు. ఇన్ సర్వీసు ఉపాధ్యాయులు రెగ్యులర్ డైట్, బిఎడ్ అభ్యర్థులతో సమానంగా టెట్ నిర్వహించడం సమంజసం కాదని అన్నారు. 50 సంవత్సరాల వయస్సు పైబడి, 2010 కన్నా ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సిలబస్ లో ఉన్న అసంబద్ధ అంశాలను తొలగించి ఆయా సబ్జెక్టుల మీదనే పరీక్ష నిర్వహించాలని అన్నారు. గతంతో పోలిస్తే ఫీజు భారం ఐదు రెట్లు పెరిగినందున ఫీజును తగ్గించాలని, కామన్ క్వాలిఫయింగ్ మార్కులను నిర్దేశించాలని కోరారు.




## రామప్పను సందర్శించిన అరోమా సింగ్ ఠాకూర్



వెంకటాపూర్, మార్చి 27, ప్రభాతవార్త :

రామప్ప దేవాలయాన్ని దక్షిణ మధ్య రైల్వే ఐజీ అరోమా సింగ్ ఠాకూర్ బుధవారం సందర్శించారు. ఆలయ పూజరులు ఆమెకు స్వాగతం పలికి రామలింగేశ్వరుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎన్నిక

ఐనవోలు, మార్చి27, ప్రభాతవార్త

పున్నేలు గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ఆదేశానుసారం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎన్నిక జరిగింది. ఈ కమిటీకి విలేజ్ ఆర్గనైజర్ చైర్‌పర్సన్‌గా పొన్నం రమ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయరాకుల పరమేశ్వర్ కన్వీనర్‌గా ఎన్నుకున్నారు. వీరితో పాటు 15మంది మహిళ కమిటీ సభ్యులను ప్రతి తరగతికి ముగ్గురు చొప్పున విద్యార్థుల తల్లిదండ్రులలో ఒకరిని తప్పనిసరిగా ఎస్సీ లేక ఎస్టీకి సంబందించి మహిళా సంఘంలో సభ్యులుగా ఉండే విధంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పరమేశ్వర్ మాట్లాడారు. పాఠశాల అన్ని రంగాల్లో అభివృద్ది చెందుటకు మౌలిక వసతులు మెరుగు పర్చుటకుగాను అమ్మ ఆదర్శ పాఠశాల కృషి చేస్తుందన్నారు. సమావేశంలో ఉపాధ్యాయులు వసంత, యాకయ్య, కొమురయ్య, ఇందిరా, స్వప్న, నరేందర్, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ జర్నలిస్ట్ సుధాకర్‌రావు కుటుంబానికి ఆర్థికసహాయం



ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

సీనియర్ జర్నలిస్ట సుధాకర్‌రావు కుటుంబానికి టియుడబ్ల్యూజె(ఐజేయు) శాఖ సూచన మేరకు మరిపెడ మండల శాఖ తరుపున రూ. 10వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ ఆర్థిక సహాయాన్ని బుదవారం ఐజేయు సీనియర్ నాయకులు దాసరి క్రిష్టారెడ్డి, టీయూడబ్ల్యూజే హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్లు సుధాకర్‌రావు కుటుంబ సభ్యులకు హనుమకొండలోని వారి స్వగృహంలో అందజేశారు. ఈ సందర్భంగా దాసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు సహాయం చేయడంలో మహబూబాబాద్ జిల్లా శాఖ అనేక సందర్భాల్లో తన ప్రత్యేకతను మంచితనాన్ని చాటుకుందన్నారు. ఉమ్మడి జిల్లా కోశాధికారి జర్నలిస్టులకు సేవలందించిన సుధాకర్ కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని పంపించడం అభినందనీయమన్నారు. ఆపదలో, ఆసరలో ఉన్న జర్నలిస్టులకు మేమున్నామని భరోసానిస్తున్న, మహబూబాబాద్ టియూడబ్ల్యూజే(ఐజేయు) యూనిట్‌ను, మరిపెడ మండల శాఖను ఐజేయు నాయకులు దాసరి కృష్ణారెడ్డి, రాజిరెడ్డి, సుధాకర్లు ప్రశంసించారు.

# గాయపడిన ఉపాధ్యాయులకు అండగా ఉంటాం

### పీఆర్‌టియూ తెలంగాణ వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి



వరంగల్ కలెక్టరేట్, ప్రభాతవార్త:-

వరంగల్‌న జిల్లాలో ఏసీబీ రైడ్ చేయడానికి వెళ్తున్న అధికారులు సాక్షులుగా తమవెంట తీసుకెళ్ళిన ప్రధాన ఉపాధ్యాయులకు ఇద్దరికీ కారు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. అందులో జి. బిక్షపతి కోమాలోకి వెళ్ళగా ఎ. కృష్ణమూర్తి కాలు విరిగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ఈ ఇద్దరు ఉపాధ్యాయ కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామని పిఆర్‌టియూ తెలంగాణ వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వారి కుటుంబాలకు భరోసా కల్పించారు. ఎ. కృష్ణమూర్తి, జి. బిక్షపతిల ప్రమాద విషయం తెలుసుకున్న పిఆర్‌టియూ తెలంగాణ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కోలేపాక సంగీత రాష్ట్రసంఘానికి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన పిఆర్‌టియూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గార్లపాటి ఉమాకర్ రెడ్డి, డా॥పర్వతి సత్యనారాయణలకు ఏసీబి డైరెక్టర్‌కి, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌కి విషయం వివరించి ఇద్దరు ఉపాధ్యాయులను అన్ని విధాల సహకరించాలని, చికిత్స పొందుతున్న కాలానికి ఓడి సౌకర్యం ఇవ్వాల్సిందిగా కోరగా కమిషనర్, డైరెక్టర్ స్పందించి వరంగల్ డీఈఓకు నివేదిక ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారు. బుధవారం వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోలేకపాక సంగీత, కొండ్రెడనఇడ శ్రీనివాస్ రెడ్డిలు, జిల్లా విద్యాధికారిని కలిసి సత్వరమే విద్యా సంచాలకులకు అవసరమైన నివేదికను అందించవలసిందిగా తెలియజేయగా డీఈవో కావలసిన నివేదికను తయారుచేసి వెంటనే పంపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సంగీత మాట్లాడుతూ... మా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గార్లపాటి ఉమాకర్ రెడ్డి, డాక్టర్ పర్వతి సత్యనారాయణ ఎప్పటికప్పుడు గాయపడిన వారికి లబ్ది చేకూరడానికి కావలసిన సహాయ సహకారాలు అందిస్తూ అధికారులకు విజ్ఞప్తులు చేస్తున్నారని, అదేవిదంగా జిల్లా శాఖ తరపున జిల్లా విద్యాధికారి కూడా మేము విషయాన్ని దృష్టికి తీసుకు రాగానే వెంటనే స్పందించడం జరిగిందని, ఉపాధ్యాయల కుటుంబ సభ్యులు, తోటి ఉపాధ్యాయులు ఆందోళన లేకుండా ఉండవచ్చని వారికి కావలసిన లబ్ది చూకూర్చే విధంగా ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రావులకార్ వెంకటేష్, ములుగు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవి, శ్రీపిరామన్న నాయక్ పాల్గొన్నారు.

# స్వీప్ కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలి

### -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావిణ్య
### -నోడల్ ఆఫీసర్లతో జరిగిన సమావేశంలో కలెక్టర్ పాల్గొని నిర్వాహకులకు పలు సూచనలు

వరంగల్ కలెక్టరేట్, మార్చి 27, ప్రభాతవార్త:-

ఓటర్లను చైతన్య పరచుటకు రూపొందించిన జిల్లా స్వీప్ కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ప్రావిణ్య ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో స్వీప్ కార్యక్రమాల కార్యాచరణపై సంబంధిత నోడల్ ఆఫీసర్లతో జరిగిన సమావేశంలో కలెక్టర్ పాల్గొని సమర్థ నిర్వాహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఓటర్లను చైతన్య పరచుటకు రూపొందించిన కార్యచరణ ప్రణాళిక అమలు చేయాలని, ముఖ్యంగా జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లోని గత అసెంబ్లీ ఎన్నికల్లో తక్కువ ఓటింగ్ శాతం జరిగిన అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి ఓటర్లను ఆకర్షించే విధంగా వినూత్న కార్యక్రమాల ద్వారా ఓటింగ్ శాతాన్ని పెంచుటకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఓటర్లు నమోదు చేసుకొని అర్హత గల వారిని వచ్చే ఏప్రిల్ 15వ తేదీలోగా ఓటరుగా నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, ఓటరు హెల్ప్ లైన్ ద్వారా నమోదుకు వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. మహిళ ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమం చేపట్టాలని అన్నారు. టీఎల్ఎఫ్‌లచే తక్కువ ఓటింగ్ శాతం జరిగిన అర్బన్ ప్రాంతాలలోని కాలనీలను, అపార్ట్మెంట్లను గుర్తించి వారికి చైతన్య పరచాలని, కళాజాతల ద్వారా గ్రామీణ ఓటర్లతో ఓటు హక్కు ప్రాధాన్యతపై చైతన్యం కల్పించాలని, యువ ఓటర్లు ఓటు హక్కు నమోదు చేసుకునేలా నమోదైన ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేలా వినూత్నంగా స్కిట్, 2కే రన్, 5కే రన్, ఫ్లాష్ మాబ్ తదితర వినూత్న కార్యక్రమాలు చేపట్టాలన్నారు. బూత్ లెవెల్ అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించాలన్నారు. ప్రతి గడపకు ఓటర్ స్లిప్పులు పంపిణీ పక్కాగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో స్వీప్ జిల్లా నోడల్ అదికారి బాగ్యలక్ష్మి డిపిఆర్ఓ అయూబ్ అలీ, డిఈఓ వాసంతి, జిఎం ఇండస్ట్రీస్ నరసింహామూర్తి, డిపిఓ కప్పన, ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మహత్యకు పాల్పడిన యువకుడిని కాపాడిన హక్షమ్ గార్డ్

వరంగల్ కలెక్టరేట్, మార్చి 27, ప్రభాతవార్త:-

రైలు పట్టాలపై పడుకొని ఆత్మహత్యకు పడిన ఓ యువకున్ని ప్రాణాలకు తెగించి రక్షించిన హోంగార్డు. వివరాలలోకి వెళ్లగా బుధవారం వరంగల్ నగరంలోని అండర్ రైల్వే గేట్ బ్రిడ్జ్ వద్ద చత్తీస్‌గఢ్ నుండి ఉపాధి కోసం వచ్చిన సోను అనే యువకుడు కుటుంబ కలహాలతో రైలు పట్టాలపై పడుకుని ఆత్మహత్య యత్నం చేసుకోబోయాడు. అతన్ని చూసి పలువురు అరవడంతో పక్కనే ఉన్న మట్టేవాడ పోలీస్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ రవి వెంటనే స్పందించి రైలు పట్టాలపై పడుకొని ఉన్న యువకుని ప్రాణాలను తెగించి కాపాడడం జరిగింది యువకుడి ప్రాణాలు కాపాడినందుకు అక్కడున్న స్థానికులు హోంగార్డును మెచ్చుకుని అభినందనలు తెలిపారు. అనంతరం వరంగల్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ, ట్రాఫిక్ సిఐ శ్రీదర్‌లు హోంగార్డు రవిని అభినందించారు.



# ఓటుహక్కుపొంది వినియోగించడం అందరి బాధ్యత




జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**జనగామ, మార్చి27 ప్రభాతవార్త :**

ఓటుహక్కు పొందడంతోపాటు వినియోగించుకోవడంలోనూ మనందరికి బాధ్యత ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. బుధవారం జిల్లాకేంద్రంలోని క్రీస్తుజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ కళాశాలలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఓటుహక్కు ఆవశ్యకత అనే అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని స్వీప్ నోడల్ అధికారి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి యువతకు స్ఫూర్తినిస్తున్న స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఓటుహక్కు పొందడమే కాదని దానిని సద్వినియోగం చేసుకోవడంలోనే మన ఔన్నత్యం ఉంటుందన్నారు. ఎటువంటి ప్రలోభాలకు తావివ్వకుండా నిష్పక్షపాతంగా వినియోగించుకోవడంలో యువత సత్తా చాటాలన్నారు. భావిభారత పౌరులుగా ఉజ్వల భవిష్యత్‌కు పునాదిగా యువత వెలుగొందాలని కలెక్టర్ ఆకాంక్ష వ్యక్తంచేశారు. తానుకూడా ఒక సామాన్య కుటుంబం నుంచే పోటీ ప్రపంచంలో పోరాడి గెలిచిన వ్యక్తిగా నేడు ఉన్నత స్థానంలో నిలవగలిగానని ఎవరు ఒకరికంటే తక్కువ అనుకోవడం సమంజసం కాదని ఆత్మ విశ్వాసంతో ఆత్మస్థైర్యంతో సమాజంలో ముందడుగు వేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో యువత ఓటుహక్కు పొందడానికి తమపేరు నమోదు చేయించుకోవాలని, సమాజాన్ని శాసించే దిశగా మార్గనిర్దేశనం చేసే విధంగా ఉండాలన్నారు. జడ్పీ సీఈవో అనిల్‌కుమార్ మాట్లాడుతూ నిష్పక్షపాత ఎన్నికలకు భారత ఎన్నికల సంఘం పలు యాప్‌లు రూపొందించిందని అందులో ఓటర్‌హెల్ప్‌లైన్ యాప్ ద్వారా ఓటుహక్కు పొందడం, సి-విజిల్ యాప్ ద్వారా ఎన్నికలు పారదర్శకంగా జరిగే విధంగా ప్రధాన భూమిక పోషించడం వంటి పలు మార్గాలను సూచించినట్లు పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో వరంగల్ ఎన్‌ఐటీ కెమికల్ ఇంజనీరింగ్ ప్రొ.డాక్టర్ ఆనంద్‌కిషోర్ కోలా, క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కాలేజీ డైరెక్టర్ డాక్టర్ విజయ్‌పాల్‌రెడ్డి, స్వీప్‌నోడల్ అధికారి వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిలో మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన కడియం

**లింగాలఘణపురం, మార్చి27 ప్రభాతవార్త :**

మండలంలోని వనపర్తి గ్రామంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డితో కలిసి బుధవారం సందర్శించారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఉంగరాల శ్రీధర్ తల్లి భారతమ్మ ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డిలు సందర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళుల్పించారు. అనంతరం శ్రీధర్‌ను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పోకల శంకరయ్య, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి గవ్వల మల్లేశ్, మద్దూరు శ్రీను, వంచ నర్సి రెడ్డి, మాజీ ఎంపీటీసీ గాడిపల్లి శ్రీను, పాక్స్ డైరెక్టర్ వేముల కృష్ణారెడ్డి, ఋషిగంపల ఆంజనేయులు, మాడపు చంద్రయ్య, కృష్ణారెడ్డి, కామిడి మల్లారెడ్డి, యాకూబ్, అంజయ్య, కృష్ణ, శేఖర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సంతురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలి



ప్రొఫెసర్ శ్రీవాత్సవ

**ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త :**

ప్రపంచీకరణ నేపథ్యంలోనే ఆధునిక సాంకేతిక విప్లవం కొత్తపుంతలు తొక్కుతుందని, మానవ అభివృద్ధిలో సాంకేతిక పరిజ్ఞానం నిత్య అవసరమైందని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ కామర్స్, బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం ఆచార్యులు చేతన్ శ్రీవాత్సవ అన్నారు. కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామర్స్, బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో ఫినెటిక్ విప్లవం అనే అంశంపై బుధవారం నిర్వహించిన రెండురోజుల జాతీయ సదస్సు ప్రారంభ సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా శ్రీవాత్సవ పాల్గొన్నారు. ప్రొఫెసర్ శ్రీవాత్సవ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఫీనెక్టివ్ విప్లవం రూపాంతరం చెందిందని ఆర్థికసేవలు పూర్తిగా డిజిటలైజేషన్ అయ్యిందన్నారు. ప్రతీ చిన్న వస్తువు కొనుగోలు చేయాలన్న డిజిటల్ మార్కెట్ విధానం కొనసాగుతుందన్నారు. బ్యాంకింగ్ రంగం పూర్తిగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై ఆధారపడి డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారన్నారు. అనంతరం సాఫ్ట్ టెట్ సిస్టమ్స్ హెచ్ఆర్ డైరెక్టర్ నరేన్ మాట్లాడుతూ స్మార్ట్‌ఫోన్, ఇంటర్నెట్ విధనాలతో ప్రపంచ వ్యాపార రంగాన్ని కొనసాగిస్తుందన్నారు. సమాజంలో ప్రతీ వ్యక్తి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే పరిజ్ఞానాన్ని నేర్చుకున్నారన్నారు. మార్కెట్‌లో ఏ వస్తువు కొనుగోలు చేయాలన్న స్మార్ట్‌ఫోన్‌తో చేయవచ్చునని పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్శిటీ ప్రొఫెర్ నరేష్‌రెడ్డి మాట్లాడుతూ డిజిటల్, ఈ కామర్స్ విధానాలతో జేబులో జీరో బడ్జెట్‌తో ఆర్థిక లావాదేవీలను కొనసాగించవచ్చని, అయితే ఒకప్పుడు బ్యాంకింగ్ రంగాలు తమ సేవలను మాన్యువల్ విధానంలో కొనసాగించేవారని, నేడు బ్యాంకులకు వెళ్లడానికి కూడా అవకాశం లేకుండా సమాజంలోని ప్రతీ వ్యక్తి ఏటీఎం, డిజిటల్ కరెన్సీ ద్వారా తమ నిత్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. కామర్స్ బిజినెస్ మేనేజ్మెంట్ డీన్ ఫ్యాకల్టీ ప్రొ.అమరవేణి మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగాలలో వచ్చిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కంప్యూటర్‌తో ముడిపడి ఉందన్నారు. బ్యాంకులను పెద్దపెద్దవారు దోకా చేసి అప్పులు ఎగ్గొట్టేవారు కూడా సాంకేతికంగానే తమ విధానాలను అనుసరిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ ప్రపంచీకరణ సరళీకరణ విధానాలు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక లావాదేవీలు నిర్వహించడం, ప్రపంచాన్ని ఒక కుగ్రామంగా మార్చడంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో దోహదపడిందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రమేష్, సెమినార్ డైరెక్టర్ డాక్టర్ కనకయ్య, మహిళా పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.వరలక్ష్మి, ప్రొ.రాజేందర్, డా.గిరిప్రసాద్, పీఆర్వో ఆదిరెడ్డి, డా.హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు ప్రాధాన్యతపై అవగాహన అవసరం

జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి

**వరంగల్ కార్పోరేషన్, మార్చి 27 ప్రభాతవార్త :**

ఓటు ప్రాధాన్యతపై అవగాహన అవసరం అని జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి అభిప్రాయపడ్డారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలోగల మెప్మా కార్యాలయంలో తెలుగుతల్లి పట్టణ సమాఖ్య సభ్యులకు ఓటు చైతన్యంపై నిర్వహించిన స్వీప్-2024 అవగాహన కార్యక్రమానికి నోడల్ అధికారి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సాధారణ లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో స్వీప్ -2024కార్యక్రమం ద్వారా ఓటుహక్కు వినిఓగంపై చైతన్యం కల్పిస్తున్నామని, రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఓటింగ్‌శాతం పెంచడానికి పట్టణ సమాఖ్యల సహకారం అవసరం అని, 18సం.లు నిండిన ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని, ఇందుకోసం సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఓటు నమోదు క్రమంలో అందచేసే ఎపిక్ కార్డు గుర్తింపు కార్డుగానే కాకుండా వివిధ సంక్షేమ పథకాలను పొందడానికి ఉపయోగపడుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 18సం.లు నిండిన యువత సుమారు 19వేల మంది ఉన్నారని, కానీ ఇప్పటివరకు సుమారు 3వేల మంది మాత్రమే ఓటరుగా నమోదు చేసుకున్నారని, పూర్తిస్థాయిలో ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించి పోలింగ్ శాతం పెంపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అనంతరం పట్టణ సమాఖ్య సభ్యులచే ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో టీపీఆర్వో కోలా రాజేష్‌కుమార్‌గౌడ్, టీఎంసీ రమేష్, యుఐబీ బ్యాంక్ మేనేజర్ సంజీవ్, సీఓలు రజిత, రమా, నాగరాజు, ప్రవీణ్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.




## ఏటూరునాగారం వార్త



మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

# రఘుపతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్



**బచ్చన్నపేట, మార్చి27 ప్రభాతవార్త :**

మండలంలోని పడమటికేశ్వాపూర్ గ్రామానికి చెందిన రఘుపతి భూ సమస్యలతో సతమతమై ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకోగా బుధవారం జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ సుహాసిని గ్రామంలోని రఘుపతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఆయన భూమి ఎన్ని ఎకరాలు, ఎక్కడి నుంచి ఎక్కడి వరకు ఉంది. అసలు పట్టాకు ఎందుకు ఎక్కలేదన్న పూర్తి వివరాలను సేకరించారు. డీఐ నూకరాజుతో పంటపొలాన్ని ఆమె పూర్తిగా సర్వే చేయించారు. భూమి హద్దులు విస్తీర్ణం ఎంత అనే అంశాలపై సవివరంగా తెలుసుకున్నారు. భూమి ఎలా వచినచంది, ఎందుకు పట్టా కాలేదన్న పూర్తి వివరాలను సేకరించింది. ఎక్కడ నుంచి ఎక్కడ వరకు ఇతని భూమి ఉందని విషయాన్ని క్లుప్తంగా తెలుసుకున్నారు. ఆమెవెంట బచ్చన్నపేట తహసీల్దార్ విశాలాక్షి, డీఐ నూకరాజు, మున్వరుల్లా, ఎంసీ రవీందర్, రఘుపతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పూర్తి వివరాలను జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామని తెలిపారు.

# షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైన ఇంటిని పరిశీలించిన ఎమ్మెల్యే



**రఘునాథపల్లి, మార్చి27 ప్రభాతవార్త :**

మండలంలోని ఖిలాషాపురం గ్రామంలో బండి శివ ఇల్లు నాలుగురోజుల క్రితం ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైంది. ఈసందర్భంగా బుధవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి ఇంటిని పరిశీలించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**- నూతన వధూవరులను ఆశీర్వదించిన కడియం..:**

మండలంలోని మండేలగూడెం గ్రామ మాజీ సర్పంచ్ ఉత్తెపు ఉమారాణి సత్యనారాయణ కుమారుని వివాహానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోదండ రామాలయంలో విగ్రహా ప్రతిష్ట

**చంద్రుగొండ, మార్చి 27 - ప్రభాతవార్త:**

మండలంలోని బాల్యతండా గ్రామంలోని కోదండ రామాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా జరుగుతున్నాయి. రాముడు, సీత, ఆంజనేయుడు, లక్ష్మణుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను పురస్కరించుకొని రెండు రోజుల నుంచి పూజలు ఘనంగా జరుగుతున్నాయి.

- కుక్కలకు చర్మ వ్యాధులు
- సెవెంత్ సెన్స్ సినిమా సీన్ తలపిస్తున్న స్కిన్ డిసీజ్
- మనుషులకు అంటుకుంటాయని భయాందోళన

# ఇదేం.. రోగం



**రేగొండ, మార్చి 26, ప్రభాతవార్త :** ఊరునిండ ఎటుచూసిన కుక్కలే. అవన్నీ చర్మవ్యాధులతో బాధపడుతూ కనిపిస్తుంటే ఇదేమి రోగం అని జనాలు ఆందోళనకు గురవుతున్నారు. సెవెంత్ సెన్స్ సినిమా సీన్ ను తలపిస్తున్న స్కిన్ డిసీస్ ను చూసే ప్రజలకు భయాందోళన కలుగుతుంది. ఒక మండల కేంద్రంలోనే కాక మండలంలోని 37 గ్రామపంచాయితీలో ఇదే పరిస్థితి. ఒక్క గ్రామంలో 100 నుండి 600 వరకు కుక్కలు ఉన్నాయి.

గత కొన్ని రోజుల నుండి కుక్కలల్లో చర్మ వ్యాధులు వ్యాపిస్తున్నాయి. ఒక కుక్క నుండి మరో కుక్కకు ఈ వ్యాధి సోకి మృత్యువాత చెందుతున్నాయి. స్కిన్ డిసీస్ వచ్చిన వెంటనే అవి బక్క చిక్కిపోయి ఇబ్బందులకు గురై చనిపోతున్న పరిస్థితి. కుక్కలకు వచ్చే ఈ ఎలర్జీ వలన వాటికి దురద కలిగి జుట్టు ఊడిపోతుంది. చర్మం మొత్తం వాటి గోకుడుకు పుళ్ళు తయారై అందహీనంగా కనిపిస్తున్నాయి. వాటిని చూస్తే ప్రతి ఒక్కరూ వామ్మో ఇదేమి రోగం అంటూ ఆందోళన చెందుతున్నారు. కుక్కల నుండి మనుషులకు ఈ రోగం వ్యాపిస్తుంతఆ అంటూ చర్చించుకుంటున్నారు.తిరుగుతున్న ఈ కుక్కలను వెంటనే అధికారులు పట్టుకొని చంపివేయాలని కొందరు, వాటికి చికిత్సలు చేయాలని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. అసలు కుక్కలకు వచ్చే ఈ వ్యాధి సాధారణ చర్మ వ్యాధి నేన, లేదా ఇంకేదైన రోగం వచ్చిందా పరీక్షించాల్సిన అవసరం ఉంది. కుక్కలకు ఆహారంతో ఎలర్జీ, లేదా ఫేను, ఈగ కొరుకుడు ద్వారా వచ్చే చర్మ వ్యాధులు కూడా ఇబ్బందులకు గురిచేస్తాయని వైద్యులు చెప్తున్నారు. అయితే ఇప్పుడు కుక్కలకు వస్తున్న ఈ చర్మ వ్యాధులను పరీక్షించి ఇది దేనికి సంబంధించిన రోగం అనేది తెలుసులోవాల్సిన పరిస్థితి ఉంది.

**- గ్రామాల్లో కుక్కల బెడద...**

గ్రామాల్లో చూసిన కుక్కలే కనిపిస్తున్నాయి. వాడ వాడల కుక్కల బెడద తీవ్రంగా ఉంది. కుక్క కాటుకు గురై చాలా మంది ఇబ్బందులకు గురవుతున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం మండలంలలోని వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో కుక్క కరిసి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన కూడా ఉన్నాయి. రోజు కుక్కకాటుకు గురై ఆస్పత్రుల పాలవుతున్న వారి సంఖ్య ఎక్కువగానే ఉంది. స్థానిక ప్రభుత్వ వైద్యశాలకే నెలకు 10 నుండి 15 వరకు కుక్క కాటుకు గురైన పేషంట్స్ వస్తున్నారని వైద్యాధికారిని హిమబిందు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి ఇంతమంది వెళ్తున్నారు అంటే ఇంకా ఆర్ఎంపి,పిఎంపి డాక్టర్లను ఆశ్రయించే వారు ప్రైవేటు వేద్యశాలకు వెళ్లేవారు ఎంతోమంది ఉన్నారు. చర్మవ్యాధులతో ఉన్న ఈ కుక్కలు కరిస్తే చనిపోయే పరిస్థితి దాపురి స్తుందని భయాందోళనకు గురవుతున్నారు ప్రజలు. దాదాపుగా ఒక్కో గ్రామంలో 100 నుండి 600 కుక్కలు ఉన్నాయి. గ్రామాల్లో కుక్కలు లేకుండా చేయాలని అధికారులను పలుమార్లు గ్రామ సర్పంచులకు, అధికారులకు ప్రజలు విన్నవించినప్పటికీ ఎవరు పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన గ్రామాల్లో కుక్కలు లేకుండా చూడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



- డాక్టర్ మైథిలి, పశువైద్యాధికారి, రేగొండ

**- సాధారణంగా గజ్జిలాంటి చర్మ వ్యాధి...**

**- డాక్టర్ మైథిలి, పశువైద్యాధికారి, రేగొండ**

**సాధారణంగా జంతువుల్లో వచ్చే ఒక రకమైన గజ్జి. ఇది చర్మవ్యాధి మాత్రమే. దీనికి మందులు వేస్తే తగ్గిపోతుంది. ఊర కుక్కలు కాబట్టి ఎవరు పట్టించుకోకపోవడంతో ఒక కుక్క ద్వారా మరో కుక్కకు ఈ చర్మవ్యాధి వ్యాప్తి చెందుతుంది. ఈ వ్యాధి ఒక్క గ్రామంలోనే కాకుండా అన్ని మండలాలలో అన్ని జిల్లాల్లో వ్యాప్తి చెందింది. ఇండ్లలో సాదుకునే కుక్కలకు వస్తే వెంటనే పశు వైద్యశాలకు తీసుకురండి. ఐవర్ మెట్రిన్ 4 ఎంజి అనే టాబ్లెట్ వేస్తే ఈ వ్యాధి తక్కువవుతుంది. నాలుగు నుండి ఆరు వారాలు, వారానికి ఒకటి చొప్పున ఈ ఐవర్ మెట్రిన్ 4 ఎంజి టాబ్లెట్ కుక్కలకు వేయాలి. గ్రామాల్లో కూడా ఊర కుక్కలకు ఈ వ్యాధి తగ్గాలంటే ఈ ఐవరమేట్రిన్ టాబ్లెట్లు ఆ కుక్కలు తినేలా ఆహారంలో కలిపి ఇవ్వాలి. ఈ చర్మ వ్యాధి వలన మనుషులకు ఎలాంటి ఇబ్బంది లేదు. మనుషులకు భయపడాల్సిన పనిలేదు. కానీ కుక్కలు కరవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.**

## యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ

# పకడ్బందిగా నిర్వహించాలి

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా
- ఏప్రిల్ 1వ తేదీలోగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు
- ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరుగకుండా కొనుగోళ్ళు జరపాలి



**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**

యాసంగి ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియను కొనుగోల్ల ప్రక్రియ పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్‌లు, వ్యవసాయ, సహకార, డిఆర్డీఏ, తూనికలు కొలతలు, రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులు, రైస్ మిల్లర్ల తో 2023-24 యాసంగి ధాన్యం కొనుగోళ్ల పై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. యాసంగి ధాన్యం కొనుగొళ్ల ప్రక్రియను పకడ్బందిగా నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 189 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, సుమారు లక్ష 20 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించామన్నారు. ఏప్రిల్ 1వ తేది వరకు ప్రతి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. ఏప్రిల్ ఒకటో తేది నుండి జూన్ 30వ తేది వరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియ నడుస్తుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలని. ఉల్లంఘన జరిగితే ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. లీగల్ మెట్రాలజీ అధికారుల ద్వారా ధ్రువీకరణ పొందిన కాంటాలు, ఎలాక్ట్రానిక్ వేయింగ్ మిషన్ లను ఉపయోగించాలన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రెండు ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి ఒక దానిలో నాణ్యత ప్రమాణాల గురించి, మరొక ఫ్లెక్సీలో అధికారుల ఫోన్ నెంబర్లు, అలాగే రైతులు పాటించవలసిన నిబంధనలు, పాటించకూడని నిబంధనలను సంబంధిత ట్రాన్స్పోర్ట్ నంబర్ కు తెలిపే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రం ఇన్చార్జులు ఏ రోజుకారోజు 16 పాయింట్ల తో కూడిన డాటాను తప్పక ఆన్లైన్ లో నమోదు చేయాలని తెలిపారు. టాగ్ చేసిన మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని తరలించాలని ట్యాగింగ్ లేని మిల్లులకు ధాన్యం తరలిస్తే కొనుగోలు కేంద్రం నిర్వహకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏప్రిల్ 1వ తేది కల్ల తప్పకుండా మండలానికి ఒక కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులకు బరోసా కల్పించాలన్నారు.రైతులు తమ సెల్ ఫోన్ నెంబర్లను ఆధార్ కార్డుతో అనుసంధానం చేసుకోవాలని తెలిపారు. రైతులు రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టకుండా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. తాలు, తేమ, గులకరాలు, మట్టి లాంటివి లేకుండా నాణ్యత పాటించాలని రైతులకు రైతు వేదికల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రైతులు తమ వెంట పట్టాధార్ పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ కాపీలను తీసుకువెళ్లాలని సూచించారు. వ్యవసాయ అధికారులు క్రాఫ్ బుకింగ్ చేపట్టడం జరిగిందని దీని ద్వారా వ్యవసాయ శాఖ ఏ.ఈ.ఓ.లు వారి ప్రాంతంలోని రైతులు పండించిన పంటల వివరాలను నమోదు చేశారని దానికి అనుగుణంగా ధాన్యం కొనుగోలు జరపడానికి సులువుగా ఉంటుందని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రతి రైతు వేదికలో, గ్రామపంచాయితీ లలో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. రైస్ మిల్లర్లు ట్యాగింగ్ లేకుండా ధాన్యాన్ని దించుకోకూడదని, గత సంవత్సరంకు సంబంధించిన స్టాకు మిల్లుల వద్ద ఉంటే వెంటనే వాటికి సంబందించిన వివరాలు తెలియజేయలని మిగిలిన సిఎంఆర్ ను మే చివరి వరకు పూర్తి చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ళలో ఇబ్బందులు తలెత్తకుండా రైతుల సమస్యల కోసం పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు చేసి ఆ నంబర్ ను రైతులకు తెలియజేయాలని ప్రతి గ్రామ పంచాయితీ లలో, రైతు వేదికలలో పోస్టర్స్ అంటించాలి. జిల్లా వ్యాప్తంగా ఉన్న రైసుమిల్లులను ఆ మండలానికి సంబందించిన తాసిల్దార్, ఎంపిడివో, వ్యవసాయ అధికారులు ప్రతీ రోజు పర్యవేక్షస్తూ ఉండాలన్నారు. రైస్ రీసైక్లింగ్ అనేది జరుగకుండా చూడాలని తెలిపారు. జిల్లాలో ఏదైన తక్కువ దరకు విక్రయించొద్దని, దళారుల బారిన పడి తక్కువకు విక్రయించొద్దని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డిఒ నరేష్, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ రాఘవేందర్, పౌర సరఫరాల అధికారి నర్సింగ్ రావు, డిసిఒ శైలజ, వ్యవసాయ అధికారి విజయ్ కుమార్, తూనికలు కొలతల అధికారి శ్రీలత, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, రవాణా అధికారి సంధాని, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జ్‌లు, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంటలు ఎండి రైతుల పరిస్థితి

# అగమ్యగోచరం





- నీళ్లు ఇవ్వకపోవడం ప్రభుత్వ నిర్లక్షమే
- ఎకరాకు రూ. 25 వేలు నష్ట పరిహారం అందించాలి...
- తెలంగాణ మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధనాచారి

**రేగొండ, మార్చి 27, ప్రభాతవార్త**

నీళ్ల లేక చేతికందే దశలో పంటలు ఎండి రైతుల పరిస్థితి దయానీయంగా మారిందని తెలంగాణ మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధనాచారి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శివారు లో ఎండిన పంటలను మాజీ స్పీకర్ సిరికొండ మధుసూధనాచారి పరిశీలించారు. రైతు మైన రమేష్, వెన్నల శ్యామ్ కు చెందిన పంటలను ఆయన పరిశీలించారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్, స్థానిక ఎంపీడివో వెంకటేశ్వర్లు తో ఫోన్లో మాట్లాడారు. ఈ ప్రాంతంలో నీళ్ల లేక ఎండిపోయిన పంటలను, రైతులను గుర్తించి రైతులకు ఎకరాకు రూ. 25 వేల చొప్పున పంటనష్టపరిహారం అందించాలని తెలిపారు. ఎస్సారెస్పీ కాలువల ద్వారా చివరి ఆయకట్టు వరకు నీళ్ళు అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉందని గుర్తు చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులు ఎప్పుడు కరెంటు గానీ నీళ్లకు గాని ఇబ్బంది పడ్డ పరిస్థితులు లేవని అన్నారు. రైతులు ఎప్పుడు కరెంటు గానీ నీళ్లకు గాని ఇబ్బంది పడ్డ పరిస్థితులు లేవని అన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా పని చేశామని గుర్తు చేశారు. మార్పు తెస్తామని అధికారంలో వచ్చిన కాంగ్రెస్ తెచ్చిన మార్పు ఇదేనా అనీ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లెంకాల రాజిరెడ్డి, ఈర్ల సదానందం, సుక నర్సింగరావు, గోపి బిక్షపతి, బింగి బిక్షపతి, పసుల అశోక్, మడికంటి ప్రభాకర్, చింతల అనిల్, నేరెళ్ల చరణ్, రాజు, దుంపేటి పోషాలు, గూటం బుచ్చిరెడ్డి, సామల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు మున్సిపల్

# వాహనాలకు వర్తించవా..?



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ఇంటిపన్ను, నల్లాబిల్లులు, షాపు ట్రేడ్‌లైసెన్స్, ఇంటినిర్మాణాలు లేకపోతే జరిమానాలు విధించే మున్సిపాలిటీ వాహనాలకు మాత్రం రోడ్డుభద్రత నిబంధనలు వర్తించవా.. రోడ్డు భద్రత నియమ నిబం ధనలు సాధారణ ప్రజలకు మాత్రమే వర్తిస్తాయా.. అధికారులు, ప్రభుత్వ వాహనాలకు ఆ నిబంధనలు వర్తించవా..? అంటే అవును అనిపిస్తుంది. ఇందుకు నిదర్శనంగా జనగామ మున్సిపాలిటీలోని వాహనాలే అని తెలుస్తుంది. ఇట్టి వాహనాల పరిస్థితులపై రవాణాశాఖ ఎప్పటికప్పుడు తనిఖీలు చేపడుతూ సంబంధిత అధికారులకు వాహన డ్రైవర్లకు సూచనలు చేయాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం ఏమిటని విమర్శలకు తావిస్తుంది. జనగామ మున్సిపాలిటీలో చెత్తసేకరణ కోసం పాత, కొత్తవాహనాలు కలిసి సుమారుగా 15నుంచి 20వాహనాలు ఉన్నాయి. ఇందులో ట్రాక్టర్లు, చెత్తసేకరణ జాకీ డీసీఎంలు సైతం ఉన్నాయి. వీటిలో ఏ ఒక్కదానికి పూర్తిస్థాయి నెంబర్‌ప్లేట్, ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్ లేకపోవడంతో పాటు టాటాఏసీ వాహన రిజిస్ట్రేసన్ లేకుండా టీఆర్ నెంబర్‌తో నడిపించడం జరుగుతుంది. ఈ వాహనాలకు నెంబర్‌ప్లేట్లు కనిపించవు, సంబందిత వాహనాలకు సంబధించిన పత్రాలు సైతం అధికారుల వద్ద పూరినతస్థాయిలో లేనట్లుగా సమాచారం. ఏదైనా ప్రమాదం సంభవిస్తే పరిస్థితి ఏమిటి అని మున్సిపాలిటీ వాహన డ్రైవర్లు సైతం పలుమార్లు అధికారులను ప్రశ్నించినా ఫలితం లేకపోయింది. అదేవిధంగా రోడ్డుభద్రత నియమ నిబంధనలు ఒక సాధారణ ప్రజలకు మాత్రమే కాకుండా అధికారులకు, అధికారుల వాహనాలకు సైతం వర్తింపు ఉంటుందని, మున్సిపాలిటీ వాహనాలను తనిఖీచేపట్టి ప్రజలకు భరోసా కల్పించాల్సిన బాధ్యత రవాణాశాఖపై ఎంతైనా ఉంది. ఇటీవలే జనగామ ఆరోబీపై ఒక టాటాఏసీ షార్ట్‌సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైన సంఘటన సైతం ఉంది. ఈఘటనలో డ్రైవర్ చాకచక్యంతో తప్పించుకోవడంతో ప్రాణాపాయం తప్పింది, ఇటువంటి వాటిని జరగకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఎంతైనా ఉంది.-విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాను..

**: జి.శ్రీనివాస్‌గౌడ్ (మోటార్‌వెహికిల్ ఇన్‌స్పెక్టర్-జనగామజిల్లా)**

నెంబరుప్లేట్లు, ఇన్సూరెన్స్, టీఆర్ నెంబర్ల విషయం నా దృష్టికి రాలేదు. విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటాను, టీఆర్ నెంబర్ అనేది 30రోజుల వరకు మాత్రమే పరిమితి. 30రోజులు దాటిందంటే రోడ్డుపై రిజిస్ట్రేషన్ లేకుండా తిరగరాదు. ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి ఫిట్‌నెస్ చెక్‌చేయించుకోవాలి. ప్రతీ సంవత్సరం ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలి. ఈ నిబంధనలు తప్పనిసరిగా ఎవరికైనా వర్తిస్తాయి. జనగామ మున్సిపల్ వాహనాలపై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటాను.

- బండ్ల రిజిస్ట్రేషన్ కొరకు ప్రభుత్వానికి లేఖ రాశాము..: **వెంకటేశ్వర్లు (మున్సిపల్ కమిషనర్-జనగామ)**

గత ప్రభుత్వం మున్సిపాలిటీకి కొత్తబండ్లను కొని ఇచ్చింది. అక్కడి వరకే మాకు బండ్లు అందించారు. వాటి పేపర్లు మిగతా విషయాలేవీ మా వద్దకు రాలేదు. దానిపై ప్రభుత్వానికి గత కమిషనర్లు, నేను లేఖ రాస్తూనే ఉన్నాము. రిజిస్ట్రేషన్ వ్యవస్థపై రవాణా శాఖ అధికారులతో కసరత్తు చేయడం జరుగుతుంది.

# ఆదివాసీల హక్కుల సాధనకు ప్రజలను కూడగడతాం

- వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు దిశగా అడుగులు
- ఆదివాసీలంతా ఏకతాటిపై వస్తే రాజ్యాధికారం
- ఐక్యతతోనే విభజించి పాలిస్తున్న పాలకులు
- ఓటు బ్యాంకు ఆయుధంగా శత్రువులపై ఎక్కు పెట్టాలి
- తుడుందెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ మైపతి అరున్‌కుమార్

**మేడారం, ప్రభాతవార్త :**

ఆదివాసీలంతా హక్కుల సాధనకు ప్రజాబలం కూడగడతామని పార్లమెంట్ ఇండ పెండెంట్ అభ్యర్థిని గెలిపించాలని ఆదివాసీలంతా ఐక్యంగా ఉంటామని తుడుందెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ మైపతి అరుణ్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రమైన తాడ్వాయిలో తుడుందెబ్బ జిల్లా ప్రెసిడెంట్ కొదగంట్ల లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. పాలకపక్షాలు కూడా చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముతున్నారని దుయ్యబట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్‌లలు కనిపిస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్నారని ఆరోపించారు. ఈ క్రమంలోనే ఆదివాసీలంతా ములుగు జిల్లాలోని పార్లమెంట్ ఎన్నికల్లో తమ సత్తా



చాటాలని పిలుపునిచ్చారు. ఆదివాసీలకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులను సాధించుకొనుటకు పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించుకోవాలని అన్నారు.

**-ఆదివాసీలంతా ఏకతాటిపై వస్తేనే రాజ్యాధికారం**



ఆది వాసీలంతా ఏకతాటిపైకి వస్తే రాజ్యాధికారం సాదించవచ్చునని భద్రాద్రి జిల్లాకు చెందిన మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వట్టం సుభద్ర అన్నారు. జిల్లా స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడుతూ .. ఆదివాసీలకు పోరాట సమయం ఆసన్నమైందని అన్నారు. రాజ్యాంగంలో మనకు కల్పించిన హక్కులను సాధించాలన్నారు. అదేవిధంగా పొదుపు సంఘాల మహిళలు, యువకులు అవగాహన కల్పించాలన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రకారంగా అన్ని అసెంబ్లీ సెగ్మెంట్‌లలో మైపతి అరుణ్‌కు ఓటు బ్యాంకు వచ్చే విధంగా భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాన్ని రూపొందించామని అన్నారు. భద్రాద్రి జిల్లా ప్రకారంగా అందరూ ఏకతాటిపై నిలబడుటకు కృతనిశ్చయంతో ఉన్నామన్నారు.

**-ప్రభుత్వ కుటిల ప్రయత్నాలను ప్రజాబలంతో గెలవాలి**

ప్రభుత్వ కుటిల ప్రయత్నాలను ప్రజా బలంతో గెలవాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కొరగట్ల లక్ష్మణ్‌రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి సమావేశానికి హాజరై మాట్లాడారు. అన్ని జిల్లాల్లోని మండల స్థాయి గ్రామస్థాయిలలో ఆదివాసీ నాయకులంతా ఏకతాటిపై నిలవాలన్నారు. ఆదివాసీలే కాకుండా ఇతరులు కూడా కూడగట్టేందుకు తమ ప్రయత్నాలను గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు చీమల చంద్రయ్య, జిల్లా నాయకులు పాయం కోటేష్, మండల అధ్యక్షుడు నూకాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి యాలం విక్రం, బంగారు రమేష్, ఈటె రామయ్య, జవ్వ స్వామి, తలడి నగేష్, గౌరబోయిన రాజబాబు, వజ్జా రాకేష్, మంగపేట, గోవిందరావు, కన్నాయిగూడెం,తాడ్వాయి మండలాల నాయకులు పాల్గొన్నారు.

వార్త



- కుక్కలకు చర్మ వ్యాధులు
- సెవెంత్ సెన్స్ సినిమా సీన్ తలపిస్తున్న స్కిన్ డిసీజ్
- మనుషులకు అంటుకుంటాయని భయాందోళన

# ఇదేం.. రోగం



రేగొండ, మార్చి 26, ప్రభాతవార్త : ఊరునిండ ఎటుచూసిన కుక్కలే. అవన్నీ చర్మవ్యాధులతో బాధపడుతూ కనిపిస్తుంటే ఇదేమి రోగం అని జనాలు ఆందోళనకు గురవుతున్నారు. సెవెంత్ సెన్స్ సినిమా సీన్ ను తలపిస్తున్న స్కిన్ డిసీస్ ను చూసే ప్రజలకు భయాందోళన కలుగుతుంది. ఒక మండల కేంద్రంలోనే కాక మండలంలోని 37 గ్రామపంచాయితీలో ఇదే పరిస్థితి. ఒక్క గ్రామంలో 100 నుండి 600 వరకు కుక్కలు ఉన్నాయి.

గత కొన్ని రోజుల నుండి కుక్కలల్లో చర్మ వ్యాధులు వ్యాపిస్తున్నాయి. ఒక కుక్క నుండి మరో కుక్కకు ఈ వ్యాధి సోకి మృత్యువాత చెందుతున్నాయి. స్కిన్ డిసీస్ వచ్చిన వెంటనే అవి బక్క చిక్కిపోయి ఇబ్బందులకు గురై చనిపోతున్న పరిస్థితి. కుక్కలకు వచ్చే ఈ ఎలర్జీ వలన వాటికి దురద కలిగి జుట్టు ఊడిపోతుంది. చర్మం మొత్తం వాటి గోకుడుకు పుళ్ళు తయారై అందహీనంగా కనిపిస్తున్నాయి. వాటిని చూస్తే ప్రతి ఒక్కరూ వామ్మో ఇదేమి రోగం అంటూ ఆందోళన చెందుతున్నారు. కుక్కల నుండి మనుషులకు ఈ రోగం వ్యాపిస్తుంతఆ అంటూ చర్చించుకుంటున్నారు.తిరుగుతున్న ఈ కుక్కలను వెంటనే అధికారులు పట్టుకొని చంపివేయాలని కొందరు, వాటికి చికిత్సలు చేయాలని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. అసలు కుక్కలకు వచ్చే ఈ వ్యాధి సాధారణ చర్మ వ్యాధి నేన, లేదా ఇంకేదైన రోగం వచ్చిందా పరీక్షించాల్సిన అవసరం ఉంది. కుక్కలకు ఆహారంతో ఎలర్జీ, లేదా ఫేను, ఈగ కొరుకుడు ద్వారా వచ్చే చర్మ వ్యాధులు కూడా ఇబ్బందులకు గురిచేస్తాయని వైద్యులు చెప్తున్నారు. అయితే ఇప్పుడు కుక్కలకు వస్తున్న ఈ చర్మ వ్యాధులను పరీక్షించి ఇది దేనికి సంబంధించిన రోగం అనేది తెలుసులోవాల్సిన పరిస్థితి ఉంది.



- డాక్టర్ మైథిలి, పశువైద్యాధికారి, రేగొండ

**- గ్రామాల్లో కుక్కల బెడద...**

గ్రామాల్లో చూసిన కుక్కలే కనిపిస్తున్నాయి. వాడ వాడల కుక్కల బెడద తీవ్రంగా ఉంది. కుక్క కాటుకు గురై చాలా మంది ఇబ్బందులకు గురవుతున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం మండలంలలోని వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో కుక్క కరిసి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన కూడా ఉన్నాయి. రోజు కుక్కకాటుకు గురై ఆస్పత్రుల పాలవుతున్న వారి సంఖ్య ఎక్కువగానే ఉంది. స్థానిక ప్రభుత్వ వైద్యశాలకే నెలకు 10 నుండి 15 వరకు కుక్క కాటుకు గురైన పేషంట్స్ వస్తున్నారని వైద్యాధికారిని హిమబిందు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి ఇంతమంది వెళ్తున్నారు అంటే ఇంకా ఆర్ఎంపి,పిఎంపి డాక్టర్లను ఆశ్రయించే వారు ప్రైవేటు వేద్యశాలకు వెళ్లేవారు ఎంతోమంది ఉన్నారు. చర్మవ్యాధులతో ఉన్న ఈ కుక్కలు కరిస్తే చనిపోయే పరిస్థితి దాపురి స్తుందని భయాందోళనకు గురవుతున్నారు ప్రజలు. దాదాపుగా ఒక్కో గ్రామంలో 100 నుండి 600 కుక్కలు ఉన్నాయి. గ్రామాల్లో కుక్కలు లేకుండా చేయాలని అధికారులను పలుమార్లు గ్రామ సర్పంచులకు, అధికారులకు ప్రజలు విన్నవించినప్పటికీ ఎవరు పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన గ్రామాల్లో కుక్కలు లేకుండా చూడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

**- సాధారణంగా గజ్జిలాంటి చర్మ వ్యాధి...**

**- డాక్టర్ మైథిలి, పశువైద్యాధికారి, రేగొండ**

**సాధారణంగా జంతువుల్లో వచ్చే ఒక రకమైన గజ్జి. ఇది చర్మవ్యాధి మాత్రమే. దీనికి మందులు వేస్తే తగ్గిపోతుంది. ఊర కుక్కలు కాబట్టి ఎవరు పట్టించుకోకపోవడంతో ఒక కుక్క ద్వారా మరో కుక్కకు ఈ చర్మవ్యాధి వ్యాప్తి చెందుతుంది. ఈ వ్యాధి ఒక్క గ్రామంలోనే కాకుండా అన్ని మండలాలలో అన్ని జిల్లాల్లో వ్యాప్తి చెందింది. ఇండ్లలో సాదుకునే కుక్కలకు వస్తే వెంటనే పశు వైద్యశాలకు తీసుకురండి. ఐవర్ మెట్రిన్ 4 ఎంజి అనే టాబ్లెట్ వేస్తే ఈ వ్యాధి తక్కువవుతుంది. నాలుగు నుండి ఆరు వారాలు, వారానికి ఒకటి చొప్పున ఈ ఐవర్ మెట్రిన్ 4 ఎంజి టాబ్లెట్ కుక్కలకు వేయాలి. గ్రామాల్లో కూడా ఊర కుక్కలకు ఈ వ్యాధి తగ్గాలంటే ఈ ఐవరమేట్రిన్ టాబ్లెట్లు ఆ కుక్కలు తినేలా ఆహారంలో కలిపి ఇవ్వాలి. ఈ చర్మ వ్యాధి వలన మనుషులకు ఎలాంటి ఇబ్బంది లేదు. మనుషులకు భయపడాల్సిన పనిలేదు. కానీ కుక్కలు కరవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.**

## యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ

# పకడ్బందిగా నిర్వహించాలి

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా
- ఏప్రిల్ 1వ తేదీలోగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు
- ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరుగకుండా కొనుగోళ్ళు జరపాలి



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

యాసంగి ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియను కొనుగోల్ల ప్రక్రియ పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్‌లు, వ్యవసాయ, సహకార, డీఆర్డీఏ, తూనికలు కొలతలు, రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులు, రైస్ మిల్లర్ల తో 2023-24 యాసంగి ధాన్యం కొనుగోళ్ల పై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పకడ్బందిగా నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 189 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, సుమారు లక్ష 20 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించామన్నారు. ఏప్రిల్ 1వ తేది వరకు ప్రతి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. ఏప్రిల్ ఒకటో తేది నుండి జూన్ 30వ తేది వరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియ నడుస్తుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలని. ఉల్లంఘన జరిగితే ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. లీగల్ మెట్రాలజీ అధికారుల ద్వారా ధ్రువీకరణ పొందిన కాంటాలు, ఎలాక్ట్రానిక్ వేయింగ్ మిషన్ లను ఉపయోగించాలన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రెండు ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి ఒక దానిలో నాణ్యత ప్రమాణాల గురించి, మరొక ఫ్లెక్సీలో అధికారుల ఫోన్ నెంబర్లు, అలాగే రైతులు పాటించవలసిన నిబంధనలు, పాటించకూడని నిబంధనలను సంబంధిత ట్రాన్స్పోర్ట్ నంబర్ కు తెలిపే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రం ఇన్చార్జులు ఏ రోజుకారోజు 16 పాయింట్ల తో కూడిన డాటాను తప్పక ఆన్లైన్ లో నమోదు చేయాలని తెలిపారు. టాగ్ చేసిన మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని తరలించాలని ట్యాగింగ్ లేని మిల్లులకు ధాన్యం తరలిస్తే కొనుగోలు కేంద్రం నిర్వహకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏప్రిల్ 1వ తేది కల్ల తప్పకుండా మండలానికి ఒక కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులకు బరోసా కల్పించాలన్నారు.రైతులు తమ సెల్ ఫోన్ నెంబర్లను ఆధార్ కార్డుతో అనుసంధానం చేసుకోవాలని తెలిపారు. రైతులు రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టకుండా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. తాలు, తేమ, గులకరాలు, మట్టి లాంటివి లేకుండా నాణ్యత పాటించాలని రైతులకు రైతు వేదికల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రైతులు తమ వెంట పట్టాధార్ పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ కాపీలను తీసుకువెళ్ళాలని సూచించారు. వ్యవసాయ అధికారులు క్రాఫ్ బుకింగ్ చేపట్టడం జరిగిందని దీని ద్వారా వ్యవసాయ శాఖ ఏ.ఈ.ఓ.లు వారి ప్రాంతంలోని రైతులు పండించిన పంటల వివరాలను నమోదు చేశారని దానికి అనుగుణంగా ధాన్యం కొనుగోలు జరపడానికి సులువుగా ఉంటుందని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రతి రైతు వేదికలో, గ్రామపంచాయితీ లలో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. రైస్ మిల్లర్లు ట్యాగింగ్ లేకుండా ధాన్యాన్ని దించుకోకూడదని, గత సంవత్సరంకు సంబంధించిన స్టాకు మిల్లుల వద్ద ఉంటే వెంటనే వాటికి సంబందించిన వివరాలు తెలియజేయలని మిగిలిన సిఎంఆర్ ను మే చివరి వరకు పూర్తి చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ళలో ఇబ్బందులు తలెత్తకుండా రైతుల సమస్యల కోసం పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు చేసి ఆ నంబర్ ను రైతులకు తెలియజేయాలని ప్రతి గ్రామ పంచాయితీ లలో, రైతు వేదికలలో పోస్టర్స్ అంటించాలి. జిల్లా వ్యాప్తంగా ఉన్న రైసుమిల్లులను ఆ మండలానికి సంబందించిన తాసిల్దార్, ఎంపిడివో, వ్యవసాయ అధికారులు ప్రతీ రోజు పర్యవేక్షస్తూ ఉండాలన్నారు. రైస్ రీసైక్లింగ్ అనేది జరుగకుండా చూడాలని తెలిపారు. జిల్లాలో ఏదైన తక్కువ దరకు విక్రయించొద్దని, దళారుల బారిన పడి తక్కువకు విక్రయించొద్దని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ నరేష్, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ రాఘవేందర్, పౌర సరఫరాల అధికారి నర్సింగ్ రావు, డిసిఓ శైలజ, వ్యవసాయ అధికారి విజయ్ కుమార్, తూనికలు కొలతల అధికారి శ్రీలత, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, రవాణా అధికారి సంధాని, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జ్‌లు, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంటలు ఎండి రైతుల పరిస్థితి అగమ్యగోచరం





- నీళ్లు ఇవ్వకపోవడం ప్రభుత్వ నిర్లక్షమే
- ఎకరాకు రూ. 25 వేలు నష్ట పరిహారం అందించాలి...
- తెలంగాణ మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధనాచారి

రేగొండ, మార్చి 27, ప్రభాతవార్త

నీళ్ల లేక చేతికందే దశలో పంటలు ఎండి రైతుల పరిస్థితి దయానీయంగా మారిందని తెలంగాణ మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధనాచారి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శివారు లో ఎండిన పంటలను మాజీ స్పీకర్ సిరికొండ మధుసూధనాచారి పరిశీలించారు. రైతు మైన రమేష్, వెన్నల శ్యామ్ కు చెందిన పంటలను ఆయన పరిశీలించారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్, స్థానిక ఎంపీడివో వెంకటేశ్వర్లు తో ఫోన్లో మాట్లాడారు. ఈ ప్రాంతంలో నీళ్ల లేక ఎండిపోయిన పంటలను, రైతులను గుర్తించి రైతులకు ఎకరాకు రూ. 25 వేల చొప్పున పంటనష్టపరిహారం అందించాలని తెలిపారు. ఎస్సారెస్పీ కాలువల ద్వారా చివరి ఆయకట్టు వరకు నీళ్ళు అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉందని గుర్తు చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులు ఎప్పుడు కరెంటు గానీ నీళ్లకు గాని ఇబ్బంది పడ్డ పరిస్థితులు లేవని అన్నారు. రైతులు ఎప్పుడు కరెంటు గానీ నీళ్లకు గాని ఇబ్బంది పడ్డ పరిస్థితులు లేవని అన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా పని చేశామని గుర్తు చేశారు. మార్పు తెస్తామని అధికారంలో వచ్చిన కాంగ్రెస్ తెచ్చిన మార్పు ఇదేనా అనీ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లెంకాల రాజిరెడ్డి, ఈర్ల సదానందం, సుక నర్సింగరావు, గోపి బిక్షపతి, బింగి బిక్షపతి, పసుల అశోక్, మడికంటి ప్రభాకర్, చింతల అనిల్, నేరెళ్ల చరణ్, రాజు, దుంపేటి పోషాలు, గూటం బుచ్చిరెడ్డి, సామల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు మున్సిపల్

# వాహనాలకు వర్తించవా..?



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఇంటిపన్ను, నల్లాబిల్లులు, షాపు ట్రేడ్‌లైసెన్స్, ఇంటినిర్మాణాలు లేకపోతే జరిమానాలు విధించే మున్సిపాలిటీ వాహనాలకు మాత్రం రోడ్డుభద్రత నిబంధనలు వర్తించవా.. రోడ్డు భద్రత నియమ నిబం ధనలు సాధారణ ప్రజలకు మాత్రమే వర్తిస్తాయా.. అధికారులు, ప్రభుత్వ వాహనాలకు ఆ నిబంధనలు వర్తించవా..? అంటే అవును అనిపిస్తుంది. ఇందుకు నిదర్శనంగా జనగామ మున్సిపాలిటీలోని వాహనాలే అని తెలుస్తుంది. ఇట్టి వాహనాల పరిస్థితులపై రవాణాశాఖ ఎప్పటికప్పుడు తనిఖీలు చేపడుతూ సంబంధిత అధికారులకు వాహన డ్రైవర్లకు సూచనలు చేయాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం ఏమిటని విమర్శలకు తావిస్తుంది. జనగామ మున్సిపాలిటీలో చెత్తసేకరణ కోసం పాత, కొత్తవాహనాలు కలిసి సుమారుగా 15నుంచి 20వాహనాలు ఉన్నాయి. ఇందులో ట్రాక్టర్లు, చెత్తసేకరణ జాకీ డీసీఎంలు సైతం ఉన్నాయి. వీటిలో ఏ ఒక్కదానికి పూర్తిస్థాయి నెంబర్‌ప్లేట్, ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్ లేకపోవడంతో పాటు టాటాఏసీ వాహన రిజిస్ట్రేసన్ లేకుండా టీఆర్ నెంబర్‌తో నడిపించడం జరుగుతుంది. ఈ వాహనాలకు నెంబర్‌ప్లేట్లు కనిపించవు, సంబందిత వాహనాలకు సంబధించిన పత్రాలు సైతం అధికారుల వద్ద పూరినతస్థాయిలో లేనట్లుగా సమాచారం. ఏదైనా ప్రమాదం సంభవిస్తే పరిస్థితి ఏమిటి అని మున్సిపాలిటీ వాహన డ్రైవర్లు సైతం పలుమార్లు అధికారులను ప్రశ్నించినా ఫలితం లేకపోయింది. అదేవిధంగా రోడ్డుభద్రత నియమ నిబంధనలు ఒక సాధారణ ప్రజలకు మాత్రమే కాకుండా అధికారులకు, అధికారుల వాహనాలకు సైతం వర్తింపు ఉంటుందని, మున్సిపాలిటీ వాహనాలను తనిఖీచేపట్టి ప్రజలకు భరోసా కల్పించాల్సిన బాధ్యత రవాణాశాఖపై ఎంతైనా ఉంది. ఇటీవలే జనగామ ఆరోబీపై ఒక టాటాఏసీ షార్ట్‌సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధమైన సంఘటన సైతం ఉంది. ఈఘటనలో డ్రైవర్ చాకచక్యంతో తప్పించుకోవడంతో ప్రాణాపాయం తప్పింది, ఇటువంటి వాటిని జరగకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఎంతైనా ఉంది.-విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాను..

**: జి.శ్రీనివాస్‌గౌడ్ (మోటార్‌వెహికిల్ ఇన్‌స్పెక్టర్-జనగామజిల్లా)**

నెంబరుప్లేట్లు, ఇన్సూరెన్స్, టీఆర్ నెంబర్ల విషయం నా దృష్టికి రాలేదు. విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటాను, టీఆర్ నెంబర్ అనేది 30రోజుల వరకు మాత్రమే పరిమితి. 30రోజులు దాటిందంటే రోడ్డుపై రిజిస్ట్రేషన్ లేకుండా తిరగరాదు. ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి ఫిట్‌నెస్ చెక్‌చేయించుకోవాలి. ప్రతీ సంవత్సరం ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలి. ఈ నిబంధనలు తప్పనిసరిగా ఎవరికైనా వర్తిస్తాయి. జనగామ మున్సిపల్ వాహనాలపై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటాను.

- బండ్ల రిజిస్ట్రేషన్ కొరకు ప్రభుత్వానికి లేఖ రాశాము..: **వెంకటేశ్వర్లు (మున్సిపల్ కమిషనర్-జనగామ)**

గత ప్రభుత్వం మున్సిపాలిటీకి కొత్తబండ్లను కొని ఇచ్చింది. అక్కడి వరకే మాకు బండ్లు అందించారు. వాటి పేపర్లు మిగతా విషయాలేవీ మా వద్దకు రాలేదు. దానిపై ప్రభుత్వానికి గత కమిషనర్లు, నేను లేఖ రాస్తూనే ఉన్నాము. రిజిస్ట్రేషన్ వ్యవస్థపై రవాణా శాఖ అధికారులతో కసరత్తు చేయడం జరుగుతుంది.

# ఆదివాసీల హక్కుల సాధనకు ప్రజలను కూడగడతాం

-వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు దిశగా అడుగులు
-ఆదివాసీలంతా ఏకతాటిపై వస్తే రాజ్యాధికారం
-ఐక్యతతోనే విభజించి పాలిస్తున్న పాలకులు
-ఓటు బ్యాంకు ఆయుధంగా శత్రువులపై ఎక్కు పెట్టాలి
-తుడుందెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ మైపతి అరుణ్‌కుమార్

మేడారం, ప్రభాతవార్త :

ఆదివాసీలంతా హక్కుల సాధనకు ప్రజాబలం కూడగడతామని పార్లమెంట్ ఇండ పెండెంట్ అభ్యర్థిని గెలిపించాలని ఆదివాసీలంతా ఐక్యంగా ఉంటామని తుడుందెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ మైపతి అరుణ్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రమైన తాడ్వాయిలో తుడుందెబ్బ జిల్లా ప్రెసిడెంట్ కొడగంట్ల లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. పాలకపక్షాలు కూడా చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముతున్నారని దుయ్యబట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్‌లలు కనిపిస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్నారని ఆరోపించారు. ఈ క్రమంలోనే ఆదివాసీలంతా ములుగు జిల్లాలోని పార్లమెంట్ ఎన్నికల్లో తమ సత్తా



చాటాలని పిలుపునిచ్చారు. ఆదివాసీలకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులను సాధించుకొనుటకు పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించుకోవాలని అన్నారు.

**-ఆదివాసీలంతా ఏకతాటిపై వస్తేనే రాజ్యా ధికారం**



ఆది వాసీలంతా ఏకతాటిపైకి వస్తే రాజ్యాధికారం సాదించవచ్చునని భద్రాద్రి జిల్లాకు చెందిన మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వట్టం సుభద్ర అన్నారు. జిల్లా స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడుతూ .. ఆదివాసీలకు పోరాట సమయం ఆసన్నమైందని అన్నారు. రాజ్యాంగంలో మనకు కల్పించిన హక్కులను సాధించాలన్నారు. అదేవిధంగా పొదుపు సంఘాల మహిళలు, యువకులు అవగాహన కల్పించాలన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రకారంగా అన్ని అసెంబ్లీ సెగ్మెంట్‌లలో మైపతి అరుణ్‌కు ఓటు బ్యాంకు వచ్చే విధంగా భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాన్ని రూపొందించామని అన్నారు. భద్రాద్రి జిల్లా ప్రకారంగా అందరూ ఏకతాటిపై నిలబడుటటకు కృతనిశ్చయంతో ఉన్నామన్నారు.

**-ప్రభుత్వ కుటిల ప్రయత్నాలను ప్రజాబలంతో గెలవాలి**

ప్రభుత్వ కుటిల ప్రయత్నాలను ప్రజా బలంతో గెలవాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కొరగట్ల లక్ష్మణ్‌రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి సమావేశానికి హాజరై మాట్లాడారు. అన్ని జిల్లాల్లోని మండల స్థాయి గ్రామస్థాయిలలో ఆదివాసీ నాయకులంతా ఏకతాటిపై నిలవాలన్నారు. ఆదివాసీలే కాకుండా ఇతరులు కూడా కూడగట్టేందుకు తమ ప్రయత్నాలను గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు చీమల చంద్రయ్య, జిల్లా నాయకులు పాయం కోటేష్, మండల అధ్యక్షుడు నూకాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి యాలం విక్రం, బంగారు రమేష్, ఈటె రామయ్య, జవ్వ స్వామి, తలడి నగేష్, గౌరబోయిన రాజబాబు, వజ్జా రాకేష్, మంగపేట, గోవిందరావు, కన్నాయిగూడెం,తాడ్వాయి మండలాల నాయకులు పాల్గొన్నారు.

# జనగామ వార్త

## 2023-24వానాకాలం సీఎంఆర్ లక్ష్యాలను పూర్తిచేయాలి



జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

2023-24వానాకాలం సీఎంఆర్ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. బుధవారం జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి రైస్‌మిల్లర్లతో వానాకాలం సీఎంఆర్ లక్ష్యాలపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో 2023-24వానాకాలం సీఎంఆర్ లక్ష్యం 21శాతంగా ఉందని పేర్కొన్నారు. అలాగే ఈ సీజన్‌లో 80.864మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుమతైందన్నారు. ఇందులో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) 54,179మెట్రిక్ టన్నులు కాగా, 11,350మెట్రిక్ టన్నుల సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తయినయందని తెలిపారు. మిగిలి ఉన్న ధాన్యం లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని మిల్లర్లను ఉద్దేశించి ఆదేశించారు. జిల్లాలో బాయిల్డ్, రా రైస్ మిల్లర్లు వారికి కేటాయించిన రోజువారీ లక్ష్యాలను పూర్తిచేయాలని ఆయన సూచించారు. ఈ సీఎంఆర్ లక్ష్యాలపై ఎవరైనా మిల్లర్లు అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గన్నీ బ్యాగులను సరైన విధంగా నిర్వహించాలని తెలిపారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారిణి ఎం.రోజారాణి, సివిల్‌సప్లయ్ మేనేజర్ డీఎం ప్రసాద్, డీటీ సీఎస్ శ్రీనివాస్, దేవా, మిల్లు అధ్యక్షులు బెల్లి వెంకన్న, బజ్జూరి జయహరి, శ్రీధర్ తదితర రైస్‌మిల్లర్లు పాల్గొన్నారు.

## పెంబర్తి చెక్‌పోస్టును తనిఖీ చేసిన సీపీ



జనగామ టౌన్, మార్చి27 ప్రభాతవార్త :

రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చెక్‌పోస్టులను ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా జనగామ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జనగామ జిల్లా సరిహద్దు పెంబర్తి ఎన్నికల చెక్‌పోస్టును బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా చెక్‌పోస్ట్ సిబ్బంది నిర్వహిస్తున్న తనిఖీ తీరు పోలీస్ కమిషనర్ పరిశీలించడంతోపాటు చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న భద్రత సిబ్బందితో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తనిఖీ సమయాల్లో ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, అలాగే వారికి ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా జాగ్రత్త పడాలని, అదేసమయంలో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ భద్రత సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీల్లో జనగామ సీఐ రఘుపతిరెడ్డి పాల్గొన్నారు.

## సోమేశ్వరుడి హుండీ ఆదాయం రూ.19.25లక్షలు



పాలకుర్తి, మార్చి27 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలకేంద్రంలోని స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.19,25,293 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న తెలిపారు. 2023, డిసెంబరు 29నుంచి 2024, మార్చి 27వరకు భక్తులు హుండీలో సమర్పించిన కానుకలు 90రోజుల ఆదాయాన్ని ఆలయ కళ్యాణ మండపంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ భువనగిరి ఇన్‌స్పెక్టర్ బి.సుమతి పర్యవేక్షణలో లెక్కించారు. 11గ్రాముల మిశ్రమబంగారం, 1కెజీ 62గ్రాముల మిశ్రమ వెండి, అమెరికా కరెన్సీ నోట్లు 1566డాలర్లు, ఆస్ట్రేలియన్ 5డాలర్లు, యూరోపియన్ 5పౌండ్ వచ్చినట్లు ఈవో తెలిపారు. హుండీ లెక్కింపులో అర్చకులు, సిబ్బంది మహబూబాబాద్ చెందిన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సేవాట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## కనీస వేతనాలను సవరించాలి: సీఐటీయూ

కొత్తగూడెం, మార్చి 27 - ప్రభాతవార్త:

ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు వర్కర్లు, షెడ్యూల్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని, అందరికీ 28 వేల రూపాయలు అందేలా ప్రభుత్వం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. కార్మికుల పనిచేసే పలు ప్రాంతాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కనీస వేతనాల అమలు కోసం ప్రభుత్వం ఇప్పటికే జారీ చేసిన కనీస వేతనాల చిత్తుప్రతిని సవరించాలని సీఐటీయూ రాష్ట్ర వ్యా ప్తంగా ఉద్యమిస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన కనీస వేతనాల ప్రభుత్వ ఉత్తర్వులు వెనక్కు తీసుకొని కార్మికుల కోసం పనిచేసే ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ కోరారు. ఇప్పటికే ప్రభుత్వం కనీస వేతనాలు 12 వేల రూపాయలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్యా రమేష్, వేణు, రబ్బు, బాషా, శ్రావణ్, నవీన్‌లు పాల్గొన్నారు.

## హీట్‌స్ట్రోక్‌పై కలెక్టర్ జిల్లాస్థాయిలో సమీక్ష

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఐస్‌ప్యాక్స్, ఫ్లూయిడ్స్ అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. బుధవారం జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా హీట్‌స్ట్రోక్‌పై జిల్లాస్థాయిలో కోఆర్డినేషన్ కమిటీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పీహెచ్‌సీల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, థర్మామీటర్లు, మందులు, ఫ్లూయిడ్స్, ఐస్‌ప్యాక్స్, బీపీ ఆపరేటర్లు, అంబులెన్స్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. చిన్నారులు, గర్భిణీల దృష్ట్యా ప్రతీ రోజు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో, పబ్లిక్ స్థలాల్లో తప్పనిసరిగా తాగునీటి సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఎండవేడి కలగకుండా హమాలీలకు క్యాప్‌లు, క్లాత్‌లు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. జిల్లాలో వడగాలులతో ప్రజలు అనారోగ్యం బారినపడకుండా తగినచర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. హీట్ స్ట్రోక్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఏసీపీ దామోదర్‌రెడ్డి, డీఏఓ వినోద్‌కుమార్, డీపీవో రంగాచారి, డీసీఎస్ఓ రోజారాణి, డీడబ్ల్యూఓ జయంతి, డీఈవో కె.రాము, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠినచర్యలు



ఏసీపీ నర్సయ్య

దేవరుప్పుల, మార్చి27 ప్రభాతవార్త :


దేవరుప్పుల మండలకేంద్రంలోని దాదాసాహెబ్ కాలనీని బుధవారం ఏసీపీ నర్సయ్య కాలనీ సమీపంలోని వాగును సిబ్బందితో కలిసి సందర్శించి అనంతరం అక్కడి కాలనీ వాసులకు సూచనలు జారీచేశారు. దాదాసాహెబ్ కాలనీ నుంచి ఇసుక అక్రమ రవాణా సాగుతున్నట్లు ఫిర్యాదు లు వస్తున్నాయని, ఇసుక అక్రమ రవాణా చేసే వ్యక్తులపై వాహన యజమానులపై కేసులు పెట్టి జైలుకు పంపుతామన్నారు. ఇసుక అక్రమ రవాణా మూలంగా భూగర్భజలాలు అడుగంటి బోర్లలోబావులలో నీటిమట్టం పడిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. తరుచూ దాదాసాహెబ్ కాలనీ నుంచి రత్రి పగలు తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా సాగుతుందని స్థానికులు పేర్కొంటున్నారని, ప్రభుత్వ, పట్టా భూములలో నుంచి కూడా ఇసుక, ఎర్రమట్టి, మొరం తరలించాలన్న ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని లేనిచో చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అవగాహన కల్పించారు. ట్రాక్టర్లు, ఇతర వాహనాలకు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్ పర్మిట్ నడిపే వ్యక్తికి తప్పకుండా డ్రైవింగ్ లైసెన్సు ఉండాలని, మైనర్లు వాహనాలు నడిపితే యజమానులపై కేసుల నమోదు అవుతాయన్నారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే వాహనాలను జప్తు చేస్తామన్నారు. ఇకపై దాదాసాహెబ్ కాలనీ నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకూడదని, ఒకవేళ అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు ఫిర్యాదులు వస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుక అవసరం ఉన్నవారు సంబంధిత తహసీల్దార్ కార్యాలయం నుంచి అనుమతులు పొందాలని తెలిపారు. కార్యక్రమంలో పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్ఐ చెన్నకేశవులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు ఆత్మహత్యకు కారకులైన వారిని సస్పెండ్ చేయాలి

### మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

బచ్చన్నపేట, మార్చి27 ప్రభాతవార్త :

మండలంలోని పడమటికేశ్వాపూర్‌లో ఈనెల 22న ఆత్మహత్యకు పాల్పడిన రైతు రఘుపతి మృతికి కారకులైన సంబంధిత అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలని జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యేకొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆత్మహత్యకు పాల్పడిన రఘుపతి కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ అసిస్టెంట్ సుమన్ రైతు దగ్గర తీసుకున్న డబ్బులు తిరిగి వారి కుటుంబానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల ఇన్‌చార్జి నూకల బాల్‌రెడ్డి, జంగిటి విద్యానాథ్, అరగొండ పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పల్లా పరామర్శ

తరిగొప్పుల, మార్చి27 ప్రభాతవార్త :

మండలకేంద్రానికి చెందిన గీత కార్మికుడు తాళ్లపల్లి బక్కయ్య తాటిచెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు జారిపడి మరణించిన విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి బుధవారం బాధిత కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈసందర్భంగా వారికి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలువేరు లింగం, తాళ్లపల్లి పోషయ్య, రాజయ్యగౌడ్, భూక్యా జుంలాల్‌నాయక్, అంకం రాజారాం, తాళ్లపల్లి అశోక్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన దంపతులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం

చెన్నారావుపేట, మార్చి 27, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్చెడ గ్రామంలో నూతన దంపతులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించారు.గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తేజావత్ బీమా-బుజ్జి దంపతుల కుమార్తె అనూష-భిక్షపతిల వివాహ వేడుకలు బుధవారం జరిగే వేడుకలకు హాజరైన శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి నూతన దంపతులకు ఆశీర్వాదం అందించారు.వీరి వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ రెడ్డి, చెన్నారావుపేట, నర్సంపేట మండలాల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, లక్ష్మణ్ నాయక్, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షులు రమేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు అమీరొద్దీన్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, కుండే కుమారస్వామి, ముత్యం బద్రయ్య, భూక్య సురేష్, కట్ల స్వామి, గ్రామ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు చిలుక రామక్క, మైనారిటీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కయాబ్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు మల్లంపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని ఎంపిక

దుగ్గొండి, మార్చి 27, ప్రభాతవార్త



జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు మల్లంపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని జనగాం కావ్యశ్రీ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బద్రమ్మ అన్నారు. బుదవారం పాఠశాలలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పీఈటి వీరగోని స్వప్న మాట్లాడులూ ఇటీవల అదిలాబాద్ జిల్లాలో జరిగిన సబ్ జూనియర్స్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచారన్నారు. ఈ నెల 29, 30, 31, 01 వరకు మహారాష్ట్రలో జరిగే జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొంటారన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం శారీరక దారుఢ్యం పెంపొందుతుందన్నారు. క్రమశిక్షణతో పట్టుదలతో ఏ పనినైనా సాధించవచ్చున్నారు. విద్యార్థిని ప్రయాణ ఖర్చులకు ప్రధానోపాధ్యాయురాలు బద్రమ్మ 2వేలు, ఉపాధ్యాయులు రఘునాథం రూ. 1000, సురేష్ రూ.1000 ఆర్థిక సహాయం చేశారు. ఉపాధ్యాయుల బృందం అభినందించారు.

## కుటుంబ కలహాలతో ఇంటినుండి వెళ్లి పోయిన వ్యక్తి

నెక్కొండ, మార్చి 27, ప్రభాతవార్త



కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఇంటి నుండి వెళ్లిపోయిన సంఘటన మండలంలోని కస్నాతండాలో వెలుగు చూసింది. పానుగంటి అశోక్(31) కిరాణం షాపు నడిపేవాడు. తన భార్య పానుగంటి ప్రవీణతో కుటుంబ సమస్యల విషయంలో గొడవపడి సాయంత్రం అందాజ సోమవారం 5.30 గంటల సమయంలో తన ఇంట్లో సెల్ఫోను, మోటార్ సైకిల్‌ను ఇంటి వద్దనే పెట్టి ఇంటి నుండి బయటకు వెళ్లి నెక్కొండ వైపుగా వెళుతున్న టూవిలర్‌పై లిఫ్ట్ అడుక్కొని పోయినాడని బందువుల ఇండ్లలో, చుట్టుపక్కల వెతికిన తన ఆచూకి దొరకనందున తగు చర్య గురించి ఆచూకి కొనుగొనుట గురించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు అచూకి తెలిసిన వారు 8712685236 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

నెక్కొండ, మార్చి 27, ప్రభాతవార్త

మండలంలోని చంద్రుగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చాగంటి నర్సయ్య తండ్రి చాగంటి నర్సయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుమల్‌నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బక్కి నరేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోక అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోంద్రకటమలు, వెంకటస్వామి, వడ్డ సురేష్, బుద్ధ సంపత్, అప్పం శ్రీనివాస్, వంగ రాజు, దద్దు నరేష్, పోకల మునీశ్వర్, బత్తుల వెంకన్న, ఎరుకల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



## వదూవరులను ఆశీర్వదించిన సీతారాంనాయక్

నర్సంపేట, మార్చి 27, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో బానోతు మంగాలిబాయి వీరన్ననాయక్ కూతురు సాయిప్రియ- అఖిల్‌నాయక్‌ల వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వదూవరులను మహబూబాబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి డా.ప్రొ. అజ్మీరసీతారాంనాయక్, చేరికల కమిటి ఇన్‌చార్జి గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కాంటెస్ట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ మాజీ అధ్యక్షులు బాల్నె జగన్, మల్యాల వినయ్‌కుమార్, కౌన్సిలర్లు గోల్యానాయక్, మినుముల రాజు, బిజెపి నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్, కార్యదర్శి విజయ్‌సింగ్, సామల ప్రవీణ్‌కుమార్, రూరత్ ప్రధాన కార్యదర్శి గంధం రాజుగౌడ్, బిజెవైఎం నాయకులు కొంకీస విగ్నేష్, చిలువేరు అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన దొంతి

నెక్కొండ, మార్చి 27, ప్రభాతవార్త



పట్టణంలోని ఇందిరాగాంధీ సెంటర్ సమీపంలో దొంగల ఐలయ్య యాదవ్-పూలమ్మ దంపతుల కుమార్తె రాజేశ్వరి కుమారుడు రాజులకు సారి, దొవతి కట్టించు కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట, చెన్నారావుపేట, మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్‌నాయక్, గోపాల్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మూసిన శ్రీనివాస్, చల్లా పాపిరెడ్డి, కుదురు సాంబయ్య, ఈదునూరి ప్రభాకర్, పోలిశెట్టి భానుప్రకాష్, ఈదునూరి దిలీప్, కుదురు జగన్, కక్కెర్ల నాగయ్య, పలుసం రాములు, వైనాల అశోక్, తాళ్లపల్లి చెన్నకేశవులు, కొత్తకొండ గణేష్, తాళ్లపల్లి భాస్కర్, గంద్రకోటి దిలప్, జమ్ముల వీరన్న, బండారి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన

పరకాల, మార్చి 27, ప్రభాతవార్త

పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని బుధవారం మున్సిపల్ ఒకటవ వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన సదుపాయాలను పరిశీలించి వారితో కలిసి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం విద్యార్థులకు మంచి భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.మెరుగైన విద్య అందించాలని తెలిపారు.సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు.విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో పైకి రావాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## ఎంబీబీఎస్ ఫలితాలలో ఆర్టీసీ కండక్టర్ కుమార్తె ఉత్తీర్ణత

నర్సంపేట, మార్చి 27, ప్రభాతవార్త



మంగళవారం వెలుబడిన ఎంబీబీఎస్ ఫలితాలలో ఆర్టీసీ నర్సంపేట డిపోకి చెందిన కండక్టర్ తాటికొండ యాదయ్య కుమార్తె తాటికొండ శృతి ఉత్తీర్ణత సాధించినట్లు కాంగ్రెస్ పార్టీ యూనియన్ ఐఎన్‌టియూసి-స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్(ఎస్ డబ్ల్యూయూ) డిపో నాయకుడు గొలనకొండ వేణు బధవారం మీడియాకు తెలిపారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లోని ఆర్‌విఎం మెడికల్ కళాశాలలో కండక్టర్ యాదయ్య కుమార్తె శృతి వైద్య విద్యనభ్యసిస్తూ ఎంబీబీఎస్ ఇటీవలే పూర్తి చేసింది.మంగళవారం వెలుబడిన ఎంబీబీఎస్ ఫలితాలలో ఆమె ఉత్తీర్ణత సాధించారు.డాక్టర్ వృత్తి అంటే ఎంతో ఇష్టమని,నాన్న యాదయ్య ఆర్టీసీలో ఎంతో కష్టపడి ఉద్యోగం చేస్తూ నన్ను వైద్యవృత్తి వైపు ప్రోత్సహించి చదివిస్తూన్నారని,జీవితంలో మరిన్ని పై చదువులు చదివి పేదలకు వైద్యం అందించడమే ధ్యేయమని ఆమె అన్నారు.కుమార్తె శృతి ఎంబీబీఎస్ పూర్తి చేయడం పట్ల తల్లిదండ్రులు యాదయ్య,జ్యోతి సంతోషం వ్యక్తం చేశారు.వారిద్దరికి డిపో ఉద్యోగులు ప్రశంసలు తెలియజేస్తూ అభినందించారు.

## ఎమ్మెల్సీ కవితను సాదారణ ఖైదిగా చూడాలి

నర్సంపేట, మార్చి 27, ప్రభాతవార్త

లిక్కర్ కేసులో అరెస్టు అయి తీహార్ జైలుకు పోయిన కవితను సాదారణ ఖైదిగా చూడాలని నర్సంపేట సొసైటి మాజీ వైస్ చైర్మన్ పాలాయి రవి అన్నారు. బుదవారం ఆయన మాట్లాడుతూ పలు కేసుల్లో అరెస్టు అయి జైలుకు పోయిన ఖైదీలకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తారో అదేవిధంగా లిక్కర్‌డాన్ కవితకు కూడా సాదారణ సౌకర్యాలే కల్పించాలి కాని ఇంటి నుండి భోజనంతో పాటు విలాస వస్తువులు అనుమతి ఇవ్వాలని చెప్పడం సరికాదన్నారు. కేసిఆర్ రాష్ట్ర సంపదను దోచుకున్న కవితను దొంగగా గుర్తించాలి తప్పా జైలులో రాచ మర్యాదలు చేయడం సరికాదన్నారు.

## కేశవపురం శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు

దుగ్గొండి, మార్చి 27, ప్రభాతవార్త



మండలంలోని కేశవపురం శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో బుదవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి సునంద దంపతులు పాల్గొని మహాహోమం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంది తిరుపతిరెడ్డి, జితేందర్‌రెడ్డి, దేవాలయ అర్చకులు పుర్ణహుతి భక్తులు పాల్గొన్నారు.



# కాళేశ్వరం ప్రాజెక్టు రిపేరు చేసి రైతులకు నీళ్లందించాలి

**-ఎమ్మెల్యేకు రైతుల బాధకంటే పార్లమెంట్ ఎన్నికలే ముఖ్యమా..?**

**-డిబిఎం 38 కాలువ ద్వారా సాగునీరందించాలి..**

**-భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి**



*రేగొండ, మార్చి 27, ప్రభాతవార్త*

కాళేశ్వరం ప్రాజెక్టును రిపేరు చేసి రైతులకు నీళ్లందించకుండా తెలంగాణ ముఖ్యమంత్రి రాజకీయం చేస్తున్నాడని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఆరోపించారు. బుధవారం మండలంలోని రంగాపల్లి గ్రామ శివారులో వరి పంటకు నీరు లేక ఎండిపోతున్నాయని తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే పంటలను పరిశీలించారు. రంగాపల్లి గ్రామం రైతు ఖాతాల నారాయణ రెడ్డి పొలాన్ని పరివీలించి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గత ఏడాది ఇదే మాసంలో సమృద్ధిగా నీరందించామని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అందించకపోవడంతో రైతులు ధీనపరిస్థితికి చేరుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సారెస్పీ నీళ్ల ద్వారా ఉమ్మడి రేగొండ మండలంలో 193ఎకరాలు ఆధారపడి రైతులు సాగు చేస్తున్నారని అన్నారు. నీళ్లలేక పంటలు ఎండిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు రైతుల బాధ మీద కంటే పారల్మెంట్ ఎన్నికల్లో లబ్దికోసమే ఆలోచన చేస్తున్నాడని ఆరోపించారు. చేరికలపై దృష్టి పెట్టి రైతులను మోసం చేస్తున్నాడని అన్నారు. 100రోజుల్లో అన్ని చేస్తామని చెప్పి గద్దెనెక్కిన సర్కారు కాళేశ్వరం గేట్లు తెరవడం చేతకాక పార్టీ ఫిరాయింపులు గేట్లు తెరిచిందని అన్నారు. రైతులకు ఇస్తానన్న రైతుబంధు రాలేదని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో కొనసాగుతున్న రైతుబంధు సహాయం ఇంకా కొనసాగుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పంట నష్టపరిహారంతో పాటు రైతుబంధు అందించి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు అంకం రాజేందర్, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ సామల పాపిరెడ్డి, నాయకులు దగ్గు వెంకన్న, బండి రమేష్, బాబురావు, పసుల అశోక్, దాట్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా విచారణ చేపట్టి, బాధితులకు న్యాయం చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**




*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

ప్రతి కేసులో పారదర్శకంగా విచారణ చేపట్టి, బాధితులకు న్యాయం చేయాలని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో బుధవారం జిల్లా పరిధిలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో ఎస్పీ నేర సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఆఆయ పోలీస్ స్టేషన్‌లలో నమోదైన గ్రేవ్ కేసులను పరిశీలించారు. ఆయా కేసులకు సంబంధించి అధికారులు సేకరిస్తున్న ఆధారాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ..పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలన్నారు. పాత నేరస్థులు, సమస్మాత్మక వ్యక్తులు, రౌడీషీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. మద్యం, గనదు, అక్రమ రవాణాను నిరోధించడంలో భాగంగా చెక్‌పోస్టులతో విధులు నిర్వర్తించే సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. సరిహద్దు రాష్ట్రాల పోలీస్ అధికారులతో సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, ఎవరైనా సరైనా ఆధారాలు లేకుండా రూ.50వేలకు మించి నగదును రవాణా చేస్తూ పట్టుబడితే, ఎన్నికల నియామవళి ప్రకారం కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. దొంగతనం కేసుల విచారణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని నేరస్థులను పట్టుకోవాలని, సొత్తును రికవరీ చేసి బాధితులకు త్వరగా అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో భూపాలపల్లి, కాటారం, వర్టికల్ డిఎస్పీలు సంపత్ రావు, గడ్డం రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, డిసిఆర్బీ, ఎస్బీ ఇన్స్‌పెక్టర్లు రామకృష్ణ, వసంత కుమార్, భూపాలపల్లి, కాటారం, చిట్యాల, మహదేవపూర్ సిఐలు నరేష్ కుమార్, నాగార్జున రావు, మల్లేష్, రాజేశ్వర్ రావు, జిల్లా పరిధిలోని ఎస్ఐలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ అధికారులు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

**-మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ పుట్ట మధూకర్**



*మల్హర్‌రావు, మార్చి 27, ప్రభాతవార్త*

ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకోబడిన తాడిచర్ల పిఏసిఎస్ ఛైర్మన్‌పై అధికారం వచ్చిందని, డబ్బు ఉందని అవిశ్వాసం తీర్మాణం పెడితే అధికార పార్టీ ప్రలోభాలకు లొంగకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడిన బిఆర్ఎస్ డైరెక్టర్‌లు మల్కా రాజేశ్వరరావు, మాచర్ల సురేష్, సుంకు రాము, పొట్ల రాజమ్మ రాజయ్యలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్న మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ పుట్ట మధూకర్ ప్రకటించారు. సొసైటీ ఛైర్మన్‌పై అవిశ్వాసం వీగిపోయిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గతంలో కాంగ్రెస్ నాయకులు మాకు ఏపార్టీ నాయకులు వద్దు అని, 10సంవత్సరాలు కష్టపడడం మా కార్యకర్తలకు విలువనిస్తామని పలుమార్లు ప్రకటించి అధికారం రాగానే కష్టపడ్డ కార్యకర్తలను పక్కనపెట్టి పక్క పార్టీ నాయకులను పార్టీలోకి తీసుకుంటున్నారని విమర్శి:చారు. జిల్లా సహకార అధికారి బలనిరూపణ షెడ్యూల్ ప్రకారం మంగళవారం జరుగుతుందని ఉత్తరంలో పేర్కొని, నిబంధనలకు విరుద్ధంగా వాయిదా వేయడం ఏంటని, ప్రభుత్వ అధికారులు అధజకార పార్టీ నాయకుల కనుసైగల్లో, కాంగ్రెస్ పార్టీ కండువాలేని కార్యకర్తల్ల వ్యవహరిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. సహకార చట్టం 31ప్రకారం కోరం లేకపోయినా సభ్యులు హాజరు కాకపోయినా అదేరోజు అవిశ్వాసం వీగిపోయినట్లు ప్రకటించవలసిన అధికారి మరుసటి రోజుకు వాయిదా వేయడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్న ప్పుడు పదవులు అనుభవించిన నాయకులు డబ్బుకు, అధికారానికి తలొగ్గి పార్టీ మారుతున్నారని, వారందరూ మలహర్ మండలం డైరెక్టర్‌లను చూసి బుద్ధి తెచ్చుకోవాలని హితవు లపికారు. కార్యక్రమంలో పిఏసిఎస్ ఛైర్మన్ చెప్యాల రామారావు, జిల్లా యువ నాయకులు జక్కు రాకేష్, మండల పార్టీ అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, మాజీ జడ్పీటీసీ గోనె శ్రీనివాస రావు, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు అజ్మీర సమ్మయ్య నాయక్, తాడిచర్ల ఎంపిటీసీ రావుల కల్పన-మొగిలి, మాజీ పార్టీ అధ్యక్షుడు తాజోద్దిన్, గ్రామశాఖ అధ్యక్షుడు అన్నంనేని మధు సూదన్ రావు, నాయకులు దేవర్నేని రాజేశ ్వరరావు, బూడిది మల్లేష్, మేడగోని సాంభయ్య, బండ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

# ఎమ్మెల్యేను కలిసిన లోడింగ్ అన్‌లోడింగ్ కార్మికులు

*భూపాలపల్లి రూరల్, మార్చి 27, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఎమెమల్యే గండ్ర సత్యనారాయణ రావును లోడింగ్ అన్‌లోడింగ్ కార్మికులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..కార్మికులను కాంట్రాక్ట్ కార్మికులుగా గుర్తించాలని, మెడికల్ విటీసీ ఫ్రీగా చేయించాలని, ఆసుపత్రి సౌకర్యం, సిఎంపిఎఫ్ కల్పించాలని ఎమ్మెల్యే ద్వారా సింగరేణి డైరెక్టర్(ఫా)కి, సింగరేణి ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్(సిఎండి)కి ఆదేశాలు జారీ చేయాలని లోడింగ్ అన్‌లోడింగ్ కమిటీ అధ్యక్షుడు బౌతు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సుమారు 50మంది కార్మికులు పాల్గొన్నారు.

# జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివాసి బిడ్డ దశదిన కర్మ



*భూపాలపల్లి రూరల్, మార్చి 27, ప్రభాతవార్త*

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని భాస్కర్ గడ్డకు చెందిన నిరుపేద ఆదివాసి బిడ్డ ఇటీవల మరణించగా 11వరోజు దశదినకర్మ కూడా చేయించుకోలేని వారి నిరుపేద పరిస్థితి తెలుసుకుని వారికి ఇచ్చిన మాట ప్రకారం బుధవారం జయశంకర్ ఫౌండేషన్ ఛైర్మన్ అయిలి మారుతి సొంత ఖర్చులతో ఆదివాసి బిడ్డకు 11వ రోజు దశదినకర్మ చేయించి వారి ఆత్మకు శాంతి చూకూరాలని భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు ప్రకటించారు. అలాగే వారి పిల్లలకు, వారి కుటుంబానికి ఏఆపద వచ్చినా వారి కుటుంబానికి సొంత అన్నలాగా అండగా ఉంటానని వారికి భరోసా కల్పించారు. కార్యక్రమానికి ఫౌండేషన్ వర్కింగ్ ప్రసిడెంట్ సాంబరాతి పోషన్న, యూత్ ఇంచార్జ్ చింతకింది, ప్రచార కార్యదర్శి పిడుగు ఓదేలు, గణపతి తదితర సభ్యులు పాల్గొన్నారు.

# ఇసుక టిప్పర్లు పట్టివేత : జేసీబి స్వాధీనం

**-ముగ్గురిపై కేసు నమోదు**

*భూపాలపల్లి రూరల్, మార్చి 27, ప్రభాతవార్త*

భూపాలపల్లి మండలంలోని వజినేపల్లి గ్రామంలో జేసిబితో రెండు టిప్పర్లలో అక్రమంగా ఇసుక నింపుతుండగా సమాచరం మేరకు భూపాలపల్లి ఎస్సై సుధాకర్ తన సిబ్బందితో దాడి చేశారు. అక్రమ ఇసుక లోడ్ చేస్తున్న గట్టు శ్రావణ్, ధరావత్ సురేష్, ముసన అనిల్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మరోక వ్యక్తి పరారీలో ఉన్నాడని, అతనిపై కూడా కేసు నమోదు చేసి జేసీబిని, టిప్పర్లను సీజ్ చేసినట్లు తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ తెలిపారు.

# జిల్లా కోర్టులో ఈ సేవా కేంద్రం ప్రారంభించిన జిల్లా జడ్జి

## -వర్చువల్ విధానంలో ప్రారంభించిన -సుప్రింకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి వై చంద్రచూడ్



మహబూబాబాద్,మార్చి27,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా కోర్టులో ఈ సేవా కేంద్రాన్ని జిల్లా ప్రిన్సిపల్ జడ్జి చంద్రశేఖర్ ప్రసాద్ బుధవారం రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. కాగా వర్చువల్ విధానంలో సుప్రింకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి వై చంద్రచూడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ కేసు యొక్క స్థితిగతులు, కేసుకు సంబంధించిన పూర్తి సమాచారా సర్టిపై కాపిలను పొందవచ్చని, న్యాయవ్యవస్థలోని 12రకాల పౌరసేవలను అత్యంత వేగంగా ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ఈ కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. ఈ సేవాలో 1.కేసు స్థితిగతులు, తదుపరి విచారణ తేది, సంబంధిత విచారణలను స్వీకరించడం. 2.సర్టిఫైడ్ కాపిలకు సంబంధించిన ఆన్‌లైన్ ధరఖాస్తుల స్వీకరణ. 3.హార్ట్‌కాపి పిటిషన్ల స్కానింగ్, ఈ సంతకం, వీటిని సిఐఎస్‌లోకి దాఖలు చేయడం ఫైలింగ్ నెంబర్‌ను జనరేట్ చేయడం, వంటి వాటితో పాటు పిటిషన్ల ఈఫైలింగ్‌ను చేయడం. 4.ఈ-స్టాంప్ పేపర్ల కొనుగోలులో కక్షిదారులకు సహాయపడడం. 5.ఆధార్ ఆధారిత డిజిటల్ సంతకాన్ని పొందుటలో సహాయపడడం. 6.ఆండ్రాయిడ్, ఐఓఎస్ ఆధారిత చరవాణులతో ఈ-కోర్టు అనువర్తనానికి సంబంధించిన ప్రకటనలు వెలువరించడం, వాటిని డౌన్‌లోడ్ చేసుకోవడంలో సహాయపడడం. 7.ఈ-ములాఖత్ అపాయిట్‌మెంట్ ద్వారా జైలులో ఉన్న బంధువులను కలువడానికి సహాయపడడం. 8.సెలవుపైనున్న న్యాయాధికారులకు సంబంధించిన విచారణలకు సమాదానమివ్వడం. 9.ఏదేని న్యాయస్థానం యొక్క చిరునామ/స్థానానికి సంబంధించిన విచారణలు, ఏదేని కేసు విచారణకు చేపట్టబడినదా లేదా అనే విచారణకు సమాదానం ఇవ్వడం. 10.జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ లేదా హైకోర్టు న్యాయ సేవాధికార సంస్థ లేదా సుప్రింకోర్టు న్యా సేవాధికార సంస్థల నుండి ఉచిత న్యాయ సేవలను ఎలా పొందాలనే విషయంలో ప్రజలకు మార్గనిర్దేశకత్వం చేయడం. 11.ట్రాఫిక్ చలాన్లు, చిన్న నేరాలకు సంబంధించిన ఫైన్ చెల్లింపులకు ఆన్‌లైన్‌లో కట్టుటకు వీలు కల్పించడం. 12.ఈ-కోర్టు సేవాల ద్వారా డిజిటల్‌రూపంలో అందుబాటులో ఉన్న అన్ని ఇతర సేవల గురించిన సందేహాలను నివృత్తి చేయడం. తదితర సేవలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సురేష్, ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి కె.మౌనిక, అధనపు జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, బార్ కౌన్సిల్ ప్రసిడెంట్ డి.వెంకటస్వామి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలి

### -ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు

మరిపెడ,మార్చి27,ప్రభాతవార్త



సంక్షేమ హాస్టల్లో చదివే విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలకేంద్రంలోని ఎస్.సి, బి.సి సంక్షేమ హాస్టళ్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో అన్నిరకాల నిత్యవసర సరకుల ధరలు పెరుగుతున్నా విద్యార్థుల కాస్మోటిక్ చార్జీలు మాత్రం పెంచడం లేదని దుయ్యబట్టారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడంలేదన్నారు. మరిపెడ మండల హాస్టళ్ల పట్ల జిల్లా అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ తనిఖీలు నిర్వహించడం లేదన్నారు. చాలా మంది వార్డెన్‌లు సమయపాలన పాటించకపోవడంతో విద్యార్థులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. తక్షణమే సంక్షేమ హాస్టళ్లో తనిఖీలు నిర్వహించి సమయపాలన పాటించని వార్డెన్‌లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, వినయ్, పూజ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బలగాలతో వాహనాల తనిఖీ

కురవి,మార్చి27,ప్రభాతవార్త



రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు బుధవారం డిఎస్పి తిరుపతిరావు, సిఐ సర్వయ్యల పర్యవేక్షణలో ఎస్సై గోపి 365జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయిన నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పకడ్బందీగా అమల్లో ఉంటుందని డిఎస్పి తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమాలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమంగా నగదు రవాణా చేసినా ప్రభుత్వ చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీల్లో పోలీస్ అధికారులతో పాటు కేంద్రబలగాలు పాల్గొన్నారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న తనిఖీలు

### -టౌన్ ఎస్సై అరుణ

మహబూబాబాద్,మార్చి27,ప్రభాతవార్త

రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు టౌన్ ఎస్సై అరుణ ఆధ్వర్యంలో బుధవారం ప్రధాన రహదారిపై వచ్చే వాహనాలను ఆర్థిగార్డెన్ వద్ద వాహన తనిఖీలు ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి వాహనాన్ని ఆపి క్షున్నంగా తనిఖి చేసి కారులో ఉన్న బ్యాగులను పరిశీలించారు. ఈ తనిఖీల్లో సిబ్బంది పాల్గొన్నారు.



## రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

గార్ల, మార్చి27 ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో ఉంటు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఇల్లందు శాసనసభ్యులు కోరంకనకయ్య వైద్యులకు సూచించారు. బుధవారం మండల పరిధి గోపాలపురం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట, ద్వజస్థంబాల ప్రతిష్ట కార్యక్రమాల్లో ఆయన పాల్గొని పూజలు నిర్వహించి అనంతరం స్థానిక ఆసుపత్రిని సందర్శించి రోగులను పరామర్శించి ఆసుపత్రిలో వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన పరిసరాలను, ఆసుపత్రిలోని పలువార్డులు, ఆపరేషన్ థియెటర్, పార్మసీ తదులను పరిశీలించి వైద్యులకు పలుసూచనలు చేశారు. ఈసందర్భంగా రోగులకు అవసరమైన సేవలపై, పలుఅంశాలను ప్రభుత్వం దృషికి తీసుకెళ్ళి పరిష్కారం కోసం కృషి చేస్తాన్నారు. ఈకార్యక్రమంలో మాజిఎంపి పోరిక బలరాంనాయక్, ఎంపిపి భట్టు నాగరాజు, జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్, జిల్లా సూపరిండింట్ డాక్టర్ వెంకట్రాములు, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రమేష్, వైద్యాధికారులు డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్, వైద్యులు, వైద్యసిబ్బంది, తదితరులున్నారు.

## టెట్ ధరఖాస్తు ఫీజులు తగ్గించాలి

గార్ల, మార్చి27 ప్రభాతవార్త:



నిరుద్యోగ యువతకు భారంకానున్న టెట్ ధరఖాస్తుల ఫీజులు తగ్గించాలని తెలంగాణ గిరిజనసంఘం జిల్లా ఉపాద్యక్షులు మాళోత్ శాంతికుమార్ బుధవారం ఒకప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చలగాటం ఆడిందని, కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి రాకమునుపు యూత్‌డిక్లరేషన్ పేరుతో యువతను ఆశలమత్తులో ఉంచిందని, గత ప్రభుత్వం పోకడలను అనుసరించకుండా నిరుద్యోగుల ఆర్థిక పరిస్థితులను గుర్తించాలని హితవు పలికారు. గతంలో టెట్ పరీక్షకు సంబంధించి 300రూ.లు ఉండేదని, దానిని 1000రూ.లకు పెంచడంతో రెండు పరీక్షలకు గాను 2000రూ.లు నిరుద్యోగ యువతకు మరింతభారంగా ఉందని ఆవేధన వ్యక్తం చేశారు. టెట్ పరీక్షకేంద్రాలను పెంచాలని, జిల్లాలో రెండు సెంటర్లను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టెట్ ధరఖాస్తు ఫీజులు తగ్గించని యెడలా రాష్ట్రవ్యాపిత అభ్యర్థులతో కలిసి వామపక్ష యువజన, విద్యార్థి సంఘాలను కలుపుకొని పెద్దయెత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## అభివృద్ధియే లక్ష్యంగా ప్రజలకు సేవలందిస్తా

### -మాజిఎంపి, బిజెపి ఎంపిఅభ్యర్థి అజ్మిర సీతారాంనాయక్

గార్ల, మార్చి27 ప్రభాతవార్త:



గతంలో మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా ప్రజలు ఆశీరవదించి గెలుపించగా పార్లమెంటు నియోజకవర్గంలో అభివృద్ధి చేసి చూపించానని అదేవిధంగా పార్లమెంటు నియోజకవర్గ ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని, అందుకు ప్రధానమంత్రి మోడి ఆద్వర్యంలో మానుకోట జిల్లా అన్నిరంగాల్లో మరింత అభివృద్ధికి పాటుపడుతానని మాజి ఎంపి, బారతీయ జనతాపార్టి మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి అజ్మిర సీతారాం నాయక్ అన్నారు. బుధవారం మండల పరిధి గోపాలపురం గ్రామంలో నిర్వహించిన నాభిశీల, ఆలయాల ద్వజస్థంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించి అనంతరం మండల కేంద్రంలోని పార్టి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో ఎంపిగా ఉన్న హయాంలో పార్లమెంటు నియోజకవర్గంతో పాటు మండలంలో గార్ల, పుల్లూరు రైల్వే అండర్‌బ్రిడ్జి నిర్మాణాలు, బయ్యారం పెద్దచెరువు సస్యశామలం కోసం నిధులు, కేంద్రప్రభుత్వంతో మాట్లాడి బయ్యారంలో ఏకలవ్య పాఠశాల నిర్మాణం, గార్ల రైల్వేస్టేషన్‌లో పలు ఎక్‌ప్రెస్ రైళ్ళ నిలుపుదలకు ఎంతో కృషి చేశానని చేసిన అభివృద్ధిని గుర్తుకు చేశారు. అంతేకాకుండా నాప్రొఫేసర్‌గా యూనివర్సిటీ విద్యార్థులను ఏకంచేసి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు అనేక ఉద్యమాలలో పాల్గొని కృషి చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ నియంత పాలనలో అభివృద్ధి మాటునా ఖజానాను దోచుకున్నారని, అభివృద్ధిలో వెనుకబడి అప్పులరాష్ట్రంగా మారిందని, నాహయాంలో అభివృద్ధికి పాటుపడి చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తించినా, కేసిఆర్ పార్టి గుర్తించకుండా ఎంపి అభ్యర్తిగా నన్ను గుర్తించకపోవడం పార్టికి దురదృష్టకరమని, ఎంపిగా పోటిచేసి ప్రజాసేవలో ఉండాలని బ్రారతీయ జనతాపార్టిలో చేరి మహబూబాబాద్ పార్టమెంటు అభ్యర్థిగా పోటీలో నిలబడ్డానని, మరోసారి ఎంపి అభ్యర్థిగా ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. కేంద్రంలో మళ్ళి మోడి ఆద్వర్యంలో ప్రభుత్వం విజయవంతగా ఏర్పడనున్నదని ధీమావ్యక్తం చేశారు. మోడి ఆద్వర్యంలో ఎంపినియోజకవర్గంతో పాటు మండలం మరింత అభివృద్ధికి నావంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్రమైనార్టి మోర్చాకార్యదర్శి రావూక విమల్‌కుమార్‌జైన్, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు రాంచంద్రనాయక్, శశివర్దన్, తోడేటి నాగరాజు, జంపాల శ్రీను, జశ్వంత్ ఠాకూర్, అజ్మిర రాము, గుగులోత్ దేవా, కార్యకర్తలు, తదితరులున్నారు.

## పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలి

తొర్రూరు,మార్చి 27,ప్రభాతవార్త

తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని బకాయి దారులు తమ ఆస్తిపన్నులు చెల్లించి మున్సిపాలిటి అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ పి.శాంతి కుమార్ కోరారు.బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మున్సిపాలిటికి ప్రధాన ఆదాయ వనరైన ఆస్తిపన్ను వంద శాతం వసూలు చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.తొర్రూరు పట్టణంలో పేరుకుపోయిన బకాయిలు మొండిపద్దులు ఉన్నాయని నేటి నుండి వారి ఆస్తులను జప్తు చేయడం జరుగుతుందని కావున బకాయి దారులు తమ ఆస్తి పన్ను చెల్లించి మున్సిపాలిటీ సిబ్బందికి సహకరించాలన్నారు.2023-24 సంవత్సరానికి గాను భారీగా పేరుకు పోయిన ఆస్తిపన్ను దారులకు నోటీసులు ఇచ్చిన వారి నుండి ఎటు వంటి స్పందన లేకపోవడం వలన టాక్స్ కట్టని సముదాయాలను సీజ్ చేసి మున్సిపాలిటీకి తరలించడం జరుగుతుందన్నారు.పన్నుపై అధిక మొత్తంలో పెనాల్టిపైన 90% ప్రభుత్వం మినహాయింపు ఇస్తున్నందున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సకాలంలో పన్నులు చెల్లించి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టస్వామి తదితరులు పాల్గొన్నారు.



## బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

తొర్రూరు,మార్చి 27,ప్రభాతవార్త,

తొర్రూరు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా కలువకొలను ప్రవీణ్‌రాజ్ జనరల్ సెక్రటరీగా ఘణపురం రామకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి రావుల రఘురామ్‌రెడ్డి,వల్లపు ఐలోని లు తెలిపారు.బుధవారం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.ఉపాధ్యక్షులుగా అలువాల శ్రీశైలం,ట్రెసరర్ గా సైదులు,జాయింట్ సెక్రటరీగా తాటికొండ కృపావతి క్రీడలు,సాంస్కృగా సెక్రటరీగా మాదగాని నాగరాజు,ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా గంగాధరి విజయ,బొర్రా కుమారస్వామిలు ఎన్నికైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్ రాజు,రామకృష్ణ లు మాట్లాడుతూ బార్ సభ్యుల సహకారంతో తొర్రూరు ప్రాంత ప్రజలకు విలువలతో కూడిన న్యాయ సేవలను అందిస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు బండపల్లి వెంకన్న,వల్లపు రమేష్ ,మధుసూధన్, యాకాంబ్రం,నరేష్,శ్రీనివాస్,లాలు,భాస్కర్,యాకేందర్,ప్రవీణ్,వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.





## దోపిడిలేని సమాజాన్ని కోరిన వేగుచుక్క భగత్ సింగ్

### -పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



స్వాతంత్రమంటే పాలకులు మారడం కాదు, సమాజంలో అసమానతలు పోయి ప్రతి మనిషి స్వేచ్ఛగా బతకడం అని చెప్పిన భగత్ సింగ్ ఆశయాల కోసం పోరాడాల్సిన అవసరం నేటి విద్యార్థి, యువతరం మీద ఉందని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు. భారత స్వాతంత్ర్య యోధులు భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా పోచంపల్లి పట్టణంలోని రమాదేవి ఫంక్షన్ హాల్‌లో వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సభకు పట్టణ కార్యదర్శి పగడాల శివ అధ్యక్షత వహించగా, ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ.. ఇరవై మూడేళ్ల వయసులో దేశ స్వాతంత్రం మహాయోధులు భగత్ సింగ్ అని, వారి చైతన్య స్ఫూర్తితో దేశంలోని సమస్యలపై పోరాడాలని, దేశంలో కార్పొరేట్ల కోసం ప్రభుత్వ ఆస్తులన్నిటినీ ప్రైవేటు పరం చేస్తున్న మోడీ, దేశ సమస్యల నుండి ప్రజల్ని పక్కదారి పట్టించడం కోసం దేవుడు మతం అంటూ ప్రజల మధ్యచ విద్వేషాలను రెచ్చగొడుతూ హిందూ, ముస్లింల గొడవలకు కారణమవుతున్నాడు, ఏ ఎన్నికల ప్రచారానికి వచ్చినా దేవుడి పేరుతో రెచ్చగొట్టే ప్రసంగాలు తప్ప, ప్రజల అభివృద్ధికి దోహదపడే ఏ పథకాల గురించి, సంస్కరణల గురించి మాట్లాడడం లేదు. ఆ విధంగా దోపిడీ పీడన లేని నూతన సమాజం కోసం యువతరం, ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సభలో పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి చిరబోయిన బాలకృష్ణ, జిల్లా నాయకులు ఆకుల కృష్ణ, రాచకొండ ఉదయ్, ఆరె ఉదయ్ కిరణ్, సూరిబాబు, సుధాకర్, సతీశ్, నోముల శివకుమార్, నాగరాజు, పగడాల సతీష్, గోవర్ధన్, మహేష్, సతీష్, సాయి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన పంటలు పండించాలి

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని పెద్ద రావులపల్లి గ్రామ క్లస్టర్ రైతు వేదికలో పంటలపై పురుగుల తెగుళ్ల జీవ నియంత్రణ పద్ధతులు విభాగం, ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం హైదరాబాద్ నుండి డాక్టర్ ఏ.రామకృష్ణబాబు అలాగే యాదాద్రి భువనగిరి జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్‌కుమార్, అలాగే పోచంపల్లి వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు బుఖ్యా దేవ్ సింగ్ ఆధ్వర్యంలో గిరిజన ఉప ప్రణాళిక క్రింద వరిలో సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి ఇంద్రియాల, గౌసికొండ, రామలింగంపల్లి గిరిజన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త ఏ.రామకృష్ణబాబు మాట్లాడుతూ.. వరి పంటలో ఎక్కువగా ఆశించే కాండం తొలుచు పురుగు అలాగే అగ్గి తెగులు లాంటి వాటికి రైతులు ఇప్పటి ముబ్బడిగా పురుగు మందులు వాడి పెట్టుబడి ఖర్చులు పెంచుకుంటున్నారూ, తద్వారా పురుగులు మందులు తట్టుకునే గుణంతో పాటు పర్యావరణాన్ని కూడా కలుషితం అవుతుంది అన్నారు. అధికమించడానికి సమగ్ర వ్యవస్థ పద్ధతిలో ముఖ్యంగా జీవ నియంత్రణ పద్ధతులను వాడితే పంటలో ఉన్న పురుగులను తెగుళ్లను సహజంగా అరికట్టడానికి వీలవుతుందని చెప్పారు. అలాగే ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. రైతులు కాండం తొలుచు పురుగు



నివారణకు లింగాకర్షణ బుట్టలను ఎలా ఉపయోగించాలి, తద్వారా ఈ పురుగులను ముందుగానే పసికట్టి అవసరమైనప్పుడు నివారించుకోవాలో వివరించారు. అలాడే ఏడిఏ దేవ్ సింగ్ మాట్లాడుతూ.. ప్రతి రైతు పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని పెట్టుబడిని తగ్గించి వ్యవసాయ పనులను చేసుకుంటే మంచి ఆదాయంతో పాటు కలుషితం లేని పంటలను మంచి దిగుబడిని సాధించి మార్కెట్లో మంచి రేటు పొందచ్చని చెప్పారు. తదుపరి ఈ కార్యక్రమంలో మొత్తం 60 మంది గిరిజన రైతులకు ఉప ప్రణాళిక కింద వరి పంటకు ఒక ఎకరాకు సరిపడే అంటే కాండము తులుచు లింగాకర్షక బుట్టలను, ట్రైకో గ్రామ పురాన్న జీవులను, వేప నూనె, సుడోమోనోస్ ఫ్లోరోసిన్స్, అనే జీవ నియంత్రణ ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ అలీ ఖాన్, అలాగే విస్తరణాధికారులు శిరీష, పవిత్రం, రాజశేఖర్, క్రాంతి, గిరిజన రైతులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

**నెల్లికుదురు,నర్సింహులపేట, దంతాలపల్లి, ఇనుగుర్తి, పెద్దవంగర, చిన్నగూడూరు**

## గంగమ్మతల్లికి భోనాల చెల్లింపులు

ఇనుగుర్తి, మార్చి 27, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని గుంటి చెరువు వద్ద ఉన్నటువంటి గంగమ్మ తల్లికి యాదవసంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభోవంగా డప్పు,చప్పులతో భోనాల చెల్లించి మొక్కులు చెల్లించారు.మంగళవారం రాత్రి ప్రత్యేకంగా అలంకరించిన గంపలను మహిళలు నెత్తిన ఎత్తుకుని ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యాదవసంఘం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

### -కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



యాదగిరిగుట్టలోని ప్రభుత్వ విప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో ఆత్మకూరు మండలం నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆత్మకూరు మండలం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బూడిద శేఖర్ గౌడ్, టీసీ సెఎల్ అధ్యక్షుడు రంగ పరశురాములు గౌడ్, బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆలేటి నరసింహా గౌడ్, కోరే అశోక్, కొండపల్లి సాంబ, గట్టు శేఖర్ తదితరులు పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దశాని సిద్దులు గౌడ్, ఆత్మకూర్ మాజీ సర్పంచ్ జన్నా యికోడే నగేశన, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పోతగని మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సు

తుర్కపల్లి ప్రభాతవార్త:

పిఎంసి స్కీంలో భాగంగా తుర్కపల్లి మండలం మోడల్ స్కూల్‌లో బుధవారం యుక్త వయస్సు బాలికల ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ సుధీర్ రెడ్డి, విద్యార్థుల సాధికారత సాధించడం పట్ల, ఆడ పిల్లలపై వివక్షత, సెల్ ఫోన్ నిర్వహణ పట్ల నష్టాలు, బాలికల్లో రక్తహీనతపై అవగాహన తగు నివారణ చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.మధుప్రకాశ్, ఉపాధ్యాయురాలు ప్రసన్నకుమారి, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ విప్లవ సాయుధ పోరాట వీరుడు కుంజ రాము

## ఘనంగా కుంజ కొమ్మాలు(రాము) 19వ వర్ధంతి వేడుకలు



కొత్తగూడ మార్చి 27 ప్రభాతవార్త


ఆదివాసీ విప్లవ సాయుధ పోరాట వీరుడు కుంజ రాము సతీమని రాష్ట్ర పంచాయితీ రాజ్,గ్రామీణా అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ(సీతక్క)అన్నారు.బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య అధ్యక్షతన కుంజ రాము వర్ధంతి




నిర్వహించారు.మండలంలోని మొండ్రాయిగూడెం నూతన గ్రామపంచాయితీలోని మోకాళ్ళపల్లి గ్రామంలో తన కుటుంబ సభ్యులు కుమారుడు సూర్య,కోడలు,రాము స్మారక స్థూపం వద్ద 19 వర్థంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుంజ రాము మరణం ఆదివాసీ సమాజానికి తీరని లోటని జల్ జంగిల్ జమీన్ అనే నినాదాన్ని బుజాన వేసుకొని అటవి నీరు భూమి పై హక్కు కోసం మా ఊళ్ళో మా రాజ్యం కోసం కొమురం భీం బిర్సా ముండ, రాంజీ గొండ్,సోయం గంగూలు ఆదివాసి పోరాట యోధుల స్ఫూర్తిని పొంది భారత రాజ్యాంగం కల్పించిన ఐదవ షెడ్యూల్ కి స్వయం పరిపాలన కావాలని ఆదివాసీల అస్థిత్వం మనుగడలో ఉంటాయని అది సాయుధ పోరాటం ద్వారా మాత్రమే సాధ్యం మ ఇతర ప్రాంతాల వారితో సమానంగా ఆదివాసీ సమాజం అభివృద్ధి చెందాలంటే స్వయం పాలన అవసరం అని భావించి ఉద్యమాలు తప్పనిసరి అని త్రికరణశుద్ధి తో 35 యేళ్ళ పాటు ఉద్యమ జీవితం లో ప్రజాస్వామ్య సామాజిక మార్పు కోసం క్రియశీలక పాత్ర పోసించాడు 2004 సెప్టెంబర్ 30న ఆదివాసి లెబరేషన్ టైగర్స్(ఏఎల్టి)ని స్థాపించడం జరిగింది.2005 మార్చి 27 న వరంగల్ ఖమ్మం సరిహద్దు ఏర్రమ్మ గుట్ట ప్రాంతంలో జరిగిన కాల్పుల్లో అసువులు బాశాడు అనేక సంఘాలను బలోపేతం చేస్తూ వెనుకబడిన కులాలను చైతన్య వంతులను చేస్తూ అనేక పోరాటాలు ఉద్యమాలు చేస్తూ అడవి తల్లి ఒడిలో కన్ను మూయడం జరిగిందని అదివాసి హక్కుల కోసం ఆదివాసీల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటం చేయడం జరిగిందని ఆయన మరణం ఆదివాసి సమాజానికి తీరని లోటని మంత్రి సీతక్క అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పుల్సం పుష్పలతశ్రీసివాస్,ఎంపీపీ బానోత్ విజయరూప్‌సింగ్,సుంకరబోయిన మొగిళి,లావన్యవెంకటన్న,వెల్దండి వేణు,మాజి సర్పంచ్‌లు మల్లెల రణధీర్,ఇర్ప రాజేశ్వర్,ఎంపిటీసిలు బూర్క పుష్పలత,హోలావత్ సాలుకిసురేష్,ప్రశాత్,రంజిత్,కుంజ రాము కుమారుడు సూర్య తో పాటు ఆదివాసి ఉద్యమ నాయకులు ప్రజా సంఘాల నాయకులు కవులు కళాకారుల ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైభవంగా కొడవటంచ జాతర

## ఘనంగా లక్ష్మీనరసింహస్వామి నాగబలి -ముగిసిన నరసింహుడి బ్రహ్మోత్సవాలు







రేగొండ, మార్చి 27, ప్రభాతవార్త

మండలంలోని శ్రీ కొడవటంచ లక్ష్మీనరసింహ స్వామి జాతర వైభవంగా జరిగింది. బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం ఆలయ పూజారులు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. నాగవల్లి వేడుకల సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి అండాలమ్మ, గోదాదేవి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో మండపానికి తీసుకువెళ్లారు. రకరకాల పూలతో అలంకరించిన మండపంలో ఉత్సవ విగ్రహాలకు వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ నాగబలి వేడుకలను నిర్వహించారు. ఈవేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకలను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నలుమూలల నుండి భక్తులు తరలివచ్చారు. నాగబల్లి వేడుకలు కన్నుల పండువగా జరిగింది. నాగబలి కార్యక్రమంతో నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. జాతరలో సేవలందించిన ప్రత్యేక అధజకారులకు, పోలీస్ అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు, ఎన్‌సిసి, స్కౌట్ విద్యార్థులకు, పారిశుద్ధ్య కార్మికులను ఆలయ ఛైర్మన్ ముల్కనూరి భిక్షపతి, ఈఓ శ్రీనివాసులు సన్మానించి అభినందనలు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా కొడవటంచ గ్రామంలో పారిశుద్ధ్య నివారణ చర్యలను ఎప్పటికప్పుడు చేపట్టామని, గ్రామంలో వీధిలైట్లను ఏర్పాటు చేశామని, తాగునీటికి ఎలాంటి ఇబ్బంది రాకుండా చూశామని స్పెషల్ అధికారి మైథిలి, పంచాయతీ కార్యదర్శి అమూల్య తెలిపారు. జాతరను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆలయ ఛైర్మన్ ముల్కనూరి భిక్షపతి తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాతరను విజయవంతం చేశామని, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారని ఈఓ శ్రీనివాస్ పేర్కొన్నారు.

గూడూరు వార్త
గూడూరు. కొత్తగూడ. గంగారం. కేసముద్రం

## మోకాళ్ళ పల్లి లో వాటర్ ప్లాట్‌ను ప్రారంబించిన మంత్రి సీతక్క

కొత్తగూడ మార్చి 27 ప్రభాతవార్త



రోటరీ క్లబ్ నర్సంపేట వారి ఆరిఆధ్వర్యంలో స్వర్గీయ కొదుమురు శైలజ జ్ఞాపకార్థం మండలంలోని మోకాళ్ళపల్లి గ్రామములో నీటి శుద్దీకరణ యంత్రాలను రాష్ట్ర పంచాయితీ రాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయసీతక్క రిబ్బన్ కట్‌చేసి ప్రాంభించారు.ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల ఆంతంలో ఉంటున్న గ్రామ ప్రజల నీటిని శుద్ధి చేసి దాహాన్ని తీర్చేందుకు రోటరీ క్లబు ఏర్పాటు చేసినందుకు హర్షంవ్యక్తం చేశారు.మరేన్నో కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్‌రెడ్డి,శరత్‌బాబు,కోటేశ్వరరావు,రోటరీ క్లబ్ సభ్యులు ప్రవీణ్,సైప సురేష్,శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఎస్ బాధిత కుటుంబానికి టీఎస్‌సీపీఎస్ ఈ యు ఆర్థిక సహాయం

కొత్తగూడ మార్చి 27 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాల యందు ఆంగ్ల ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న కీర్తిశేషులు సిద్దబోయిన సువర్ణ కిడ్నీ సంబందిత వ్యాదితో బాధపడుతూ ఇటీవల మృతిచెందడం జరిగింది.సువర్ణ మరణాంతరం వారి కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కోవడంతో ఇటి విషయాన్ని గమనించిన టిఎస్‌సిపిఎస్ ఈయు కొత్తగూడ,గంగారం మండల శాఖల ఆధ్వర్యంలో వారి కుటుంబానికి అండదండగా నిలవాలని తలచి మండల వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు మరియు ఉద్యోగులు పెద్ద మనసుతో స్పందించి తోటి ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని ప్రధానోపాధ్యాయురాలు వాసం రాజమ్మ చేతుల మీదుగా 30 వేలు అందజేశారు.అనంతరం 2024 క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శులు వాసం ప్రభాకర్,సువర్ణపాక కృష్ణ,వ ఱడిగ సుధాకర్,కోశాధికారి విజేందర్,నీలం రమేష్,పా తశ్యాంప్రసాద్,సుభాష్,రాజేంద్ర,అశోక్,ప్రభాకర్,ఈరులాల్,రాఘవులు,చంద్రయ్య,శ్యామల,శ్రీలత,రమాదేవి,విజయ,లలిత,వసంత,ప్రేమ్‌సాగర్ పాఠశాల బృందం తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీతిరుపతమ్మ తల్లి ఊరేగింపు మహోత్సవం

మేళ్లచెరువు మార్చి 27 ప్రభాతవార్త

స్థానిక శ్రీతిరుపతమ్మతల్లి, శ్రీగోపయ్యస్వామివారి ఆలయంలో బుధవారం స్వామివారిని అమ్మవారిని విశేష పూలమాలలతో అలంకరించి అభిషేకములు నిర్వహించి తదుపరి మేళతాళములతో, భజన కోలాటములతో గ్రామ పురవీధులలో ఊరేగింపు మహోత్సవ కార్య క్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. శ్రీనివాసరావుతోపాటు తిరునాళ్ల జాతర కమిటీలసభ్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

*మహబూబాబాద్,మార్చి27,ప్రభాతవార్త*



జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని అదేవిధంగా గడువులోగా కస్టమ్ మిల్లింగ్ రైస్ లక్ష్యాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ 2023-24 సంవత్సరానికి సంబందించిన లక్ష్యం 38.039 మెట్రిక్ టన్నుల కాగా ఈ లక్ష్యాలను ప్రభుత్వం సూచించిన గడువులోగా వెంటనే పూర్తి చేయాలని సంబందిత మిల్లర్లను ఆదేశించారు. లేనియెడల సంబందిత మిల్లర్లపై చర్యలు తీసుకుంటామన్నారు. ఏప్రిల్ ఒకటి నుండి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని అందులో భాగంగానే పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. జిల్లాలో 185సెంటర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సరపతి సంఘం ఆధ్వర్యంలో 125, ఐకెపి ఆధ్వవర్యంలో 49, జిసిసి ఆధ్వర్యంలో 7 ఇతర కేంద్రాలు 4 ఏప్రిల 1న ఏర్పాటు చేయడం కోసం అన్ని చర్యలు తీసుకోవాలని సంబందిత కేంద్రాల్లో మౌళిక వసతులు విద్యుత్ సరఫరా, టార్పాలిన్స్, ప్యాడి క్లీనర్స్ గన్ని సంచులు, వేయింగ్ మిషన్ తదితర సౌకర్యాలు కల్పించి ప్రభుత్వం సూచించన తేమశాతం మేరకు మ్యాచ్చుర్ చూసి ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తడువకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రస్తుతం ఎన్నికల నియమ నిబందనలు అమలులో ఉన్నందున రాజకీయ నాయకుల ద్వారా ప్రారంభోత్సవాలు చేయకూడదని సంబందిత అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా రైతులకు ఇబ్బంది కలుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సెంటర్ నిర్వహకులకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ డేవిడ్, వ్యవసాయ శాఖ అధికారి హరిప్రసాద్, డిఎస్ఓ రాజేందర్, డిఎం సవిల్ సప్లై కృష్ణవేణి, డిహెచ్ఓ మరియన్న, మిల్లర్లు వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వ్యర్థాల నుండి ఆదాయం సమకూరే విధంగా మున్సిపాలిటీని తీర్చిదిద్దాలి

## - జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

వ్యర్థాల నుండి ఆదాయం సమకూరే విధంగా మున్సిపాలిటీని తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బుధవారం భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలో





మున్సిపాలిటీలో మంచినీటి సరఫరా, ఇంటి పన్నులు మసూళ్లు, ఇంటింటి నుంచి వ్యర్థాలు సేకరణ తదితర అంశాలపై ముప్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచినీటి సరఫరాపై ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరణపై ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరణకు తక్షణమే మున్సిపల్ కార్యాలయంలో ఫోన్ నంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును రిజిస్టర్ లో నమోదు చేయలని ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీ లోని మంచి నీటి వాల్స్ రిపోర్టు, బోర్‌వెల్స్ మ్యాపింగ్, ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా అంశాలపై నివేదిక అందజేయాలని అన్నారు. ఎక్కడైనా మంచినీటి సమస్య వస్తే ప్రత్యామ్మయంగా ప్రైవేట్ బోర్వెల్స్ ద్వారా నీటి సరఫరా చేయు విధంగా చర్యలు చేపట్టాలన్నారు.అయినప్పటికి తొలగించకపోతే మున్సిపాలిటి ద్వారా తొలగించి అందుకు అయిన వ్యయాన్ని వసూలు చేయాలని అన్నారు. మున్పిపాలిటీలో అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని, అందుకు వార్డుల వారిగా చేపట్టిన నూతన నిర్మాణాలు, వెంచర్లపై నివేదికలు అందచేయాలని తెలిపారు.అనుమతులు లేని నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఆయన మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఇంటింటి నుండి వ్యర్థాలు సేకరణ జరగాలని ఆయన సూచించారు. క్రమం తప్పక ప్రతి ఇంటి నుంచి వ్యర్థాల సేకరణ జరగాలని పెర్కొన్నారు. మున్సిపాలిటిలో చేపట్టిన పనులు మంజూరు చేసిన గ్రాంటు నిధులు, పెండింగ్ పనులు, పెండింగ్ నిధులు, చెల్లించిన నిధులపై నివేదిక అందజేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. మున్సిపాలిటీలో 71 శాతం మాత్రమే ఇంటి పన్నులు వసూలు చేశారని మిగిలిన 29 శాతం పన్నులు వసూళ్లకు చర్యలు చేపట్టాలని తెలిపారు. పన్నులు చెల్లించని డిఫాల్టర్లకు నోటీసులు జారీలు చేయాలని పెర్కొన్నారు. పన్నులు వసూళ్ల తక్కువ చేసిన సిబ్బందికి షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఆయన మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. పన్నులు వసూళ్ళలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వరరావు, డిఈ త్రినాధ్, ఎఈ మానస, మేనేజర్ స్వామి, డిపిఓ సునీల్, ఆర్ఐ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యలపై తక్షణం స్పందించాలి

## -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా మండలస్థాయి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రధానంగా సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై సమీక్షిస్తు ఉపాధిహామీ పనులు, స్కూలు యూనిఫామ్స్, ఎస్‌బీఎం వంటి పథకాలు మంజూరైన పనుల పురోగతి వంటి పలు అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, పనిచేయని బోర్వెల్స్‌లను మరమ్మతులు చేయించాలన్నారు. ప్రైవేటు బావులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. నర్మెట, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల మండలాలపై దృష్టిపెట్టాలన్నారు. మిషన్‌భగీరథ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, తాగునీటి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్డీఎఫ్ నిధుల కింద నియోజకవర్గానికి తాగునీటి వనరుల కొరకు కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఉపాధిహామీ పనులపై మాట్లాడుతూ ప్రతీ గ్రామపంచాయతీకి 200మంది



కూలీలు పాల్గొనెలా ఈజీఎస్ సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. కూలీ పనులలో పాల్గొంటున్న ఎస్సీ,ఎస్టీ కూలీల సంఖ్య తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. స్కూల్ యూనిఫాం స్టేషన్‌ఘన్‌పూర్‌లో 5600మంది ఉన్నారని, వారందరికి కొలతలు త్వరితగతిన తీసుకొని స్వయం సహాయక సంఘాల లబ్ధిదారులకు అందచేయాలన్నారు. గ్రామస్థాయిలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, శ్మశాన వాటికలు, సెగ్రిగేషన్ షెడ్స్, నర్సరీలు, నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలను ప్రతీ బుధవారం పంచాయతీ సెక్రటరీలు తప్పనిసరిగా పర్యవేక్షణ చేసి నివేదికలు అందించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానికసంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, డీఆర్‌డీఏ పీడీ మొగులప్ప, మిషన్ భగీరథ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లింగనిర్ధారణ చట్టరిత్య నేరం

## -లింగనిర్ధాణ చేసిన వారిపై కఠిన చర్యలు

## -పలు ఆసుపత్రులను తనిఖీ చేసిన డియంహెచ్‌వో కళావతిబాయి

*మహబూబాబాద్,మార్చి27,ప్రభాతవార్త*




లింగనిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరిత్య నేరం అని మహబూబాబాద్ జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి బి.కళావతిబాయి అన్నారు. బుధవారం మున్సిపాలిటి పరిధిలోని మైత్రిహాస్పిటల్, లక్ష్మిహాస్పిటల్, చిన్నారి పిల్లల హాస్పిటల్, మన్మోహన్‌రెడ్డి మల్టీ స్పెషాలిటి హాస్పిటల్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్‌లలో లింగ నిర్ధారణ అనుమతి పొందిన రెడియోలజిస్ట్‌లు, గైనకాలజిస్ట్‌లు మాత్రమే గర్భిణీలకు స్కానింగ్ చేయాలన్నారు. స్కానింగ్ చేసే గదిలో లింగ నిర్ధారణ చెప్పబడదని బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఫామ్ ఎఫ్ ఏ రోజువి ఆరోజే ఆన్‌లైన్ చేయాలని చేసిన ఫారాలన్ని ప్రతి నెల 5వ తేదీ లోగా కార్యాలయంలో సమర్పించాలన్నారు. అదేవిధంగా ఆసుపత్రల యాజ మాన్యాలు ఆసుపత్రుల్లో ధరల పట్టికను ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపాలిటిలో అనుమతి లేని చిన్నారి పిల్లల హాస్పిటల్, మన్మోహన్‌రెడ్డి మల్టీ స్పెషాలిటి హాస్పిటల్‌లను గుర్తించి అనుమతి లేనందున నోటీసులు జారీ చేయడం జరిగిందని వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో మాతా శిశుసంరక్షణ ప్రోగ్రాం అధికారి సి.హెచ్ బిందుశ్రీ, డిపిహెచ్‌ఎన్‌ఓ కావేటి మంగమ్మ, డిప్యూటి మాస్‌మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆరోగ్య విద్యాబోధకులు మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ప్రధాన లక్ష్యం

## బలరాంనాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపంచాలి

*కొత్తగూడ మార్చి 27 ప్రభాతవార్త*



బలరాం నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలింపిచి రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ప్రధాన లక్ష్యం అని పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి,స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయసీతక్క అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఆధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ తోనే గ్రామా అభివృద్ధి చెందుతాయి చెందుతున్నాయి అని అన్నారు.గత కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బలరాంనాయక్ కేంద్ర మంత్రిగా ఉండి కొత్తగూడ మండలానికి ఎన్నో అభివృద్ధి పథకాలు తీసుకువచ్చి అభివృద్ధి చేశారని అన్నారు.బలరాంనాయక్ ఓటు వేస్తే రాహుల్‌గాంధీకి గెలిపంచినట్లే అని అన్నారు.మీ ప్రాంత ప్రజల ఆశిశులతో నన్ను మంత్రిగా చేసినందుకు అను నిత్యం కష్ట పడుతూ నాయోకవర్గంలో 100 కోట్ల నిధులు ఇచ్చ గ్రామాల్లో మంచినీటి సౌకర్యం,సీసీరోడ్ల నిర్మాణం చేశాననీ అన్నారు. రాబోయే రోజుల్లో పాకాల నీటిని లిఫ్టిరిగేషన్ ద్వారా కొత్తగూడ, గంగారం మండలాలకు మంచినీటి సౌకర్యంతో పాటు సాగు నీటిని తీసుక వచ్చి సస్యశ్యామల చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరంగల్ రూరల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా రమేష్

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

వరంగల్ రూరల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా రమేష్‌ను ఎన్నిక చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, మంత్రి కొండ సురేఖ, జిల్లా పార్టీ అధ్యక్షులు స్వర్ణ, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.